


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 07-03-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 173 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఏపీకి ఏం చెప్పారో ఆ హామీలు

# నెరవేర్చండి



అదనంగా అమలు చేయమని కోరడం లేదు
మిత్రధర్మం వల్లనే సంయమనంతో ఉంటున్నాం
భాజపా నేతలు అనవసరంగా మాట్లాడుతున్నారు
శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి: విభజన చట్టంలో పేర్కొన్న హామీలను నెరవేర్చమని మాత్రమే కేంద్రాన్ని కోరుతున్నాం తప్ప అదనంగా ఏమీ అడగడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భాజపా నేతల వ్యాఖ్యలపై ఆయన శాసనసభలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి అన్యాయం చేసింది కాబట్టే అడ్రస్ లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని కోరుతున్నా. భాజపా నేతలు అనవసరంగా మాట్లాడకుండా ఇప్పటివరకు రాష్ట్రానికి దక్కింది ఏమిటో.. ఇంకా చేయాల్సింది ఏమిటో కేంద్రానికి వివరిస్తే మంచిది. ప్రజల పక్షమే.. నా పక్షం. రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధే ప్రధాన ధ్యేయం. ప్రత్యేక ప్యాకేజీ సమయంలోనూ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నేనే కోరాను. మిత్రపక్షం కాబట్టే సంయమనంతో మాట్లాడుతున్నా. లేకపోతే పరిస్థితి వేరేలా ఉండేది అని చంద్రబాబు అన్నారు.

**ఆంధ్రుల మనోభావాలు ఒకలా..**
**భాజపా నేతల తీరు మరోలా..**
**మంత్రి అచ్చెన్నాయుడు**



ఐదుకోట్ల మంది ఆంధ్రులు మనోభావాలు ఒకలా ఉంటే.. భాజపా నేతల తీరు మరోలా ఉన్నాయని మంత్రి కింజరాపు తరువాయి 2లో

# అట్టుడికిన ఉభయ సభలు



పార్లమెంటులో హోదా సెగలు
ప్రత్యేక హోదా గర్జనతో దద్దరిల్లిన ఢిల్లీ
పార్లమెంటు బయటా.. లోపలా నిరసనలు
న్యాయం జరిగేవరకు పోరాడుతాం: తెదేపా ఎంపీలు
తెదేపా ఎంపీలకు కాంగ్రెస్ ఎంపీల మద్దతు

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం కోసం దేశ రాజధాని ఢిల్లీ దద్దరిల్లింది. ఆందోళనలు, నిరసనలతో హోరెత్తిపోయిది. విభజన హామీలు నెరవేర్చేవరకు పోరాటం ఆపేది లేదని తెలుగు ఎంపీలు కేంద్రానికి గట్టి హెచ్చరిక తరువాయి 2లో








### గుజరాత్‌లో ఘోర ప్రమాదం..

# 26 మంది మృతి

- పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కు బోల్తా
- సహాయక చర్యలందిస్తున్న పోలీసులు

అహ్మదాబాద్: గుజరాత్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. పెళ్లి బృందంతో వెళు్తున్న ఓ ట్రక్కు భావ్‌నగర్ సమీపంలో రంగేలా వంతెనపై అదుపుతప్పి ఎనిమిది అడుగులు లోతున్న కాల్వలోకి పడిపోయింది. ఈ ఘటనలో తరువాయి 2లో

# మహిళామణులకు తెలంగాణ ప్రభుత్వ అవార్డులు



హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలందించిన 20 మంది ప్రముఖ మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది. అవార్డులకు ఎంపికైన వారిలో విద్య, వైద్య, క్రీడా, సాహిత్యం, నాట్యం, సంగీతం, వ్యవసాయం, సమాజసేవ తదితర రంగాలకు చెందిన వారు ఉన్నారు. ఇటీవల జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్‌లో రజత పతకం సాధించిన అరుణారెడ్డితో పాటు, సినిమా డైరెక్టర్ నందినీరెడ్డి, హైదరాబాద్ మెట్రో రైల్ డ్రైవర్ సుప్రియ సనం, ఢిల్లీ ఆర్టీసీ డ్రైవర్ సరిత, ఉద్యమ గాయకురాలు ఎదునూరి పద్మ, మహిళా సాధికారతలో యాప భద్రమ్మ తదితరులు అవార్డుకు ఎంపికయ్యారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పాటు తరువాయి 2లో

# ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష

### ఆంధ్రులకు అండగా ఉంటా



ఢిల్లీః ఏపీలో ప్రత్యేక హోదా ఉద్యమం ఊపందుకుంటోంది. అటు పార్లమెంట్ లో ఎంపీలు నిరసనలు... ఇటు ఢిల్లీ వీధుల్లో పార్టీలు, ప్రజా సంఘాలు పోరాటాలను కొనసాగిస్తున్నాయి. నిన్న వైసీపీ మహా ధర్నా నిర్వహిస్తే... ఇవాళ ఏపీ కాంగ్రెస్ ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష పేరుతో పార్లమెంట్ స్ట్రీట్‌లో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ దీక్షకు కాంగ్రెస్ అధ్యక్షుడు తరువాయి 2లో

# శ్రీలంకలో అత్యవసర పరిస్థితి



కొలంబో: శ్రీలంకలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. మత ఘర్షణల నేపథ్యంలో పది రోజుల పాటు ఎమర్జెన్సీని విధిస్తున్నట్లు అక్కడి మంత్రి ఎస్.బి దిస్సనాయకే వెల్లడించారు. శ్రీలంకలోని కాండీ జిల్లాలో బౌద్ధులు, ముస్లింల మధ్య తీవ్ర ఘర్షణలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ అల్లర్లలో ఇద్దరు మరణించారు. ఈ ఘర్షణలను దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా ఆపేందుకు పది రోజుల పాటు దేశంలో అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు దిస్సనాయకే తెలిపారు. అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన ఆధ్వర్యంలో మంత్రిమండలి ప్రత్యేకంగా సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

సోషల్ మీడియా ద్వారా ప్రజలను హింసాత్మక ఘటనలకు ప్రేరేపిస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పది రోజుల అనంతరం పరిస్థితులను బట్టి అత్యవసర స్థితి పొడిగించాలా వద్దా అనే దానిపై అధ్యక్షుడు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. పరిస్థితులను అదుపు చేసేందుకు కాండీ జిల్లాలో పలు ప్రాంతాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున బలగాలను పంపించింది. అల్లర్లను నియంత్రించేందుకు సోమవారం కాండీ జిల్లాలో కర్ఫ్యూ విధించారు. ఈరోజు కూడా పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. అల్లర్లు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని రంగంలోకి దించారు.

# పీఎన్‌బీ కుంభకోణంలో ప్రకంపనలు..

### చందాకొచ్చర్, శిఖా శర్మకు నోటీసులు!

న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) కుంభకోణం ప్రభావం మరింత మంది బ్యాంకర్లను కలవరపెడుతోంది. ఈ కేసులో ఐసీఐసీఐ బ్యాంకు చీఫ్ చందా కొచ్చర్, యాక్సిస్ బ్యాంకు చీఫ్ శిఖా శర్మలకు అవినీతి వ్యతిరేక సంస్థ ఎస్‌ఎఫ్‌ఐవో నోటీసులు జారీ చేసింది. ముకుల్ చోక్సీకి చెందిన గీతాంజలి నగల సంస్థకు రుణాలు మంజూరు చేయడంపై విచారణ జరిపేందుకు ఈ ఇరువురు టాప్ బ్యాంకర్లకు నోటీసులు జారీ చేసినట్టు చెబుతున్నారు.

ఐసీఐసీఐ బ్యాంకు సారథ్యంలోని 31 బ్యాంకుల కన్సార్షియం గీతాంజలి సంస్థకు రుణాలు మంజూరు చేసింది. కాగా ఈ కేసులో బ్యాంకు పెద్దలను నిందితులుగా కాకుండా కేవలం వివరాలు తెలుసుకునేందుకే ప్రశ్నిస్తున్నట్టు అధికార వర్గాలు అంటున్నాయి. విచారణలో భాగంగా సీబీఐ ఇప్పటికే ఐసీఐసీఐ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్ఎస్ కనన్‌ను కూడా ప్రశ్నించింది. ప్రముఖ వర్గాల తరువాయి 2లో





# అసెంబ్లీలో గన్‌కల్చర్!

### రాజస్థాన్ అసెంబ్లీలో సంఘటన

జయపుర : శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయంటే.. ఎంతో పటిష్టమైన భద్రత కల్పిస్తారు. ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా బలగాలను మోహరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపడతారు. ఇక అసెంబ్లీలోకి ప్రవేశించే ప్రజాప్రతినిధులకు కూడా సెక్యూరిటీ చెకింగ్ తప్పనిసరి. అలాంటిది ఓ ఎమ్మెల్యే తుపాకీతో అసెంబ్లీలోకి ప్రవేశించాడు. ఇది రాజస్థాన్ అసెంబ్లీలో చోటుచేసుకుంది. ఈ ఘటన అక్కడ భద్రతా ఏర్పాట్లు ఎంత దారుణంగా ఉన్నాయో తెలియజేస్తోంది.

సదూల్‌పూర్ ఎమ్మెల్యే, బీఎస్పీ నేత మనోజ్‌కుమార్ సోమవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఆయన కుర్తా జేబులో ఓ రివాల్వర్ తీసుకొచ్చారు. అసెంబ్లీలో మూడంచెల భద్రతా వ్యవస్థ ఉన్నప్పటికీ.. వాటిని దాటుకుంటూ సమావేశ మందిరానికి తరువాయి 2లో



# పక్షం రోజుల్లో అర్హులందరికి రుణాలు మంజూరు చేయాలి

- పలు సంక్షేమ పథకాల క్రింద యూనిట్లు మంజూరు చేసిన వారు వెంటనే బ్యాంకులను సంప్రదించాలి
- రుణాలను తీసుకునేందుకు ముందుకురాని వారి రాయితీ సొమ్మును వెంటనే రిటర్ను చేయాలి
- జివియంసి, మత్స్యశాఖ ప్రతిపాదించిన జాబితాలోని వారందరికీ ముద్రారుణాలు మంజూరు చేయాలి
- నీతి అయోగ్ ఖరారు చేసిన ఆర్థిక చేకూర్పులోని ఐదు పెరామీటర్లను సాధించేందుకు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: పలు ప్రభుత్వ పథకాల కింద యూనిట్లు మంజూరు చేసిన వారందరికీ రానున్న పక్షం రోజుల్లో రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ బ్యాంకర్లను ఆదేశించారు. సంబంధిత లబ్ధిదారులు అందరినీ మోటివేట్ చేసి బ్యాంకులకు పంపే విధంగా జివియంసి పరిధిలో యుసిడి.పి.డి., గ్రామీణ ప్రాంతాల్లో మండల అభివృద్ధి అధికారులు బాధ్యత వహించాలని ఆయన ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక డిసిసి సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఎస్ఎల్‌బిసి కన్వీనర్ కెఎస్‌డి.శివ వరప్రసాద్, ఎల్‌డిఎం జెఎల్ఎన్.మూర్తి, నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ శ్రీనివాసరావు తదితరులతో పాటు పలు బ్యాంకుల కంట్రోలర్లు, బ్రాంచ్ మేనేజర్లు, జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు బ్యాంకర్లు సహకరిస్తేనే విజయవంతం అవుతాయన్నారు. దేశంలో త్వరితగతిన పరివర్తన చెందుతున్న జిల్లాలో 115 జిల్లాలు ఆర్థిక చేకూర్పులోని ఐదు పెరామీటర్లను సాధించడంలో వెనుకబడినట్లు నీతి అయోగ్ ఖరారు చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ ఐదు పెరామీటర్లను సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు.

ఏఎల్‌డిఎం. జెఎల్ఎన్.మూర్తి మాట్లాడుతూ యూనిట్లు పొందిలన లబ్ధిదారులు అందరికి ఈనెల 13,14,15 తేదీల్లో రుణాలు తప్పకుండా అందజేయాలని బ్యాంకర్లను కోరారు. యుసిడి పి.డి. డి.శ్రీనివాసన్, ఏపిడి రామ్మోహన్ తదితరులతో పాటు పలు బ్యాంకుల కంట్రోలర్లు, బ్రాంచ్ మేనేజర్లు, జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకతతో అద్భుత ఫలితాలు సాధ్యం

విశాఖపట్నం: విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీస్తే వారు అత్యద్భుత ఫలితాలను సాధించి మంచి శాస్త్రవేత్తలు కాగలరని ఏపీఈపీడీసీఎల్ ఈడీ రమేష్ ప్రసాద్ పేర్కొన్నారు.

మంగళవారం నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రమేష్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రదర్శనలో తయారు చేసిన థర్మల్ పవర్ ప్లాంట్ మోడల్ బహుదా ప్రశంసనీయమైనదని అన్నారు. 2014లో వచ్చిన హుద్‌హుద్ తుపాను వలన ఏపీఈపీడీసీఎల్‌కి జరిగిన నష్టం గురించి మరియు త్వరితగతిన ఆ నష్టాన్ని ఎలా అధిగమించారో కూడా వివరించారు.







విద్యార్థుల్లో వుండే సృజనాత్మక శక్తిని మేల్కొలిపితే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని ఆయన పేర్కొన్నారు.

అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌లో మార్చి 6, 7 తేదీలలో జరుగుతున్న రెండురోజుల సదస్సు ఆర్క్-2018కి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సులో ఎలక్ట్రికల్ విభాగాధిపతి మరియు ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజారావు, సీనియర్ ప్రొఫెసర్ ఆర్. గోవర్ధనరావు, ఆర్క్ సమన్వయకర్త బి. రాజశేఖర్, డి. శ్రీలక్ష్మి, ఇతర విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దత్తత పంచాయతీ సమస్యలు పరిష్కారంకై కృషి

**సబ్ కలెక్టర్ డికె.బాలాజీ**

కొయ్యూరు : మండలంలో దత్తత తీసుకున్న మంప పంచాయతీ గ్రామాన్ని సబ్ కలెక్టర్ డికె.బాలాజీ సందర్శించారు. పంచాయతీలో ఉన్న సమస్యలు స్వయంగా తెలుసుకొని పరిష్కరించుటకు ఆయన మంగళవారం మంపలో ఉన్న అల్లూరి స్మారక మందిరాన్ని సందర్శించారు. పార్కును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గత సబ్ కలెక్టర్ పార్కును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ నెరవేరలేదని, వెంటనే బదిలీ అయ్యారని సర్పంచ్ జర్తా రాజుబాబు, ఎంపిటిసి శివరామరాజు గుర్తు చేశారు. అక్కడికి చేరుకున్న పంచాయతీ ప్రజలను స్వయంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మార్గమధ్యలో సబ్ కలెక్టర్ కంతారంలో ఫారెస్ట్ డిపార్టుమెంట్ ఇచ్చిన రెవెన్యూ భూమి 20 ఎకరాలను ఇన్‌స్పెక్షన్ చేశారు. అలాగే కొన్ని భూసమస్యలు అక్కడ ప్రజల సమక్షంలో పరిష్కారం చేశారు. సబ్ కలెక్టర్ వెంట తహసీల్దార్ రమాదేవి, ఆర్ఐ శివతో పాటు అన్ని శాఖల అధికారులు, మంప జెడ్పీటీసీ శివరామరాజు, సర్పంచ్ జర్తా రాజుబాబు పాల్గొన్నారు.



మంప గ్రామస్థులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

# పాత్రికేయుల సమస్యలపై పోరాటం

- ఇక తప్పదు నిరవధికం
- ఏపియుడబ్ల్యుజె జిల్లాశాఖ అధ్యక్షులు వి.మహాపాత్రో

విజయనగరం: జర్నలిస్ట్ సంక్షేమ నిధికి 50 కోట్ల రూపాయల నిధులను జమచేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియుడబ్ల్యుజె) విజయనగరం జిల్లాశాఖ అధ్యక్షులు వి.మహాపాత్రో డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలక్టర్ కార్యాలయం ఎదుట ఏపియుడబ్ల్యుజె జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాత్రికేయ బృందం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మేరకు హామీ ఇచ్చారని కానీ అది అమలుకు నోచుకోలేదని ఆవేదన వక్త్యం చేశారు. ఈ పోరాటం ఇప్పుడే మొదలైందని సమస్యలు పరిష్కరించేదాకా జరుగుతుందని హెచ్చరించారు. అర్హులైన జర్నలిస్ట్‌లందరికి త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేస్తామని ఇంకా ఆ విషయమై కనీసం స్పందించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్ట్‌ల ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్‌లో 200 కోట్ల రూపాయలను కేటాయించాలని ఆయన కోరారు.2018 ఏప్రిల్ మొదటి వారం నాటికి జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని, జర్నలిస్ట్‌ల హెల్త్ కార్డులను 01-04-2018 నుంచి రెన్యువల్‌లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్ట్‌ల హెల్త్ కార్డులను 01-04-2018 నుంచి రెన్యువల్‌లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలనిఅక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్ట్‌ల పిల్లలకు కార్పొరేట్ విద్యాలయాల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఈ మేరకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళేవిధంగా ఈ రోజు మండల, రెవిన్యూ డివిజన్ కేంద్రాల్లో ఏపియుడబ్ల్యుజె చెందిన పాత్రికేయులందరూ ధర్నా చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు పి.రాధాకృష్ణ జర్నలిస్ట్‌ల హెల్త్ కార్డులను 01-04-2018 నుంచి రెన్యువల్‌లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పాత్రికేయుల బృందం వినతి పత్రం ఇవ్వగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టిలోకి జర్నలిస్టుల సమస్యలు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాది అప్పారావు, సముద్రాల నాగరాజు, కె.జె.శర్మ,మంత్రిప్రగడ రవి తదితరులు పాల్గొన్నారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

VIZAG

**'e' Procurement Tender Notice No.60/2017-18/ SE(W-II)/EE-III/DB/Dt:05-03-2018**

స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ

| | | Short Tender |
|---|---|---|
| 1. | Number of works | : 11 Nos |
| 2. | Value of Works (ECV) | : Rs.22806587/- |
| 3. | Down Loading Starting Date | : 05-03-2018 @ 04.00 PM |
| 4. | Down Loading End Date | : 19-03-2018 @ 04.00 PM |
| 5. | Last date of submission Bid | : 19-03-2018 @ 04.30 PM |
| 6. | Date of opening Tenders | : 19-03-2018 @ 05.00 PM |

Note: For any other details required in respect of above tender notice, please contact EE-III before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in

Sd/-xxx
SE(W-II)

స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం - స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం

# 8న మరిడిమాంబ ఆలయం ప్రారంభోత్సవం

రోలుగుంట : మండలం ఎంకె.పట్నం గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న మరిడిమాంబ ఆలయంలో ఈ నెల 8న ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు నిర్వాహకుడు మడ్డు అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆ రోజు మండలంలో గల ఆయా గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

# గృహ నిర్మాణాలకు సన్నాహాలు

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ అవిర్భవించిన తర్వాత తొలిసారిగా పట్టణ ప్రజలకు మంజూరైన ఎన్టీఆర్ గృహ నిర్మాణా లకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా జిప్లస్3 అపార్టుమెంట్‌ను నిర్మించేందుకు పెంజెరువు సమీపంలో స్థలాన్ని సేకరించారు. ఈ స్థలాన్ని ఎక్స్‌కవేటర్ సహా యంతో చదును చేసే కార్యక్రమాలను చేపట్టి నట్లు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ఏపీకి ఏం చెప్పారో ఆ హామీలు నేరవేర్చండి

అచ్చెన్నాయుడు అన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఏం చేసిందో ముఖ్యమంత్రి చంద్రబాబు చాలాసార్లు బహిరంగంగా చెప్పారని.. ఇంకా ఏం చేయాల్సి ఉందో చెబితే మాత్రం తట్టుకోలేకపోతున్నారన్నారు. ప్రధానిని, కేంద్రాన్ని విమర్శించే ఉద్దేశం తమకు లేదన్నారు.

ప్రత్యేక హోదా పొడిగించలేదు

ఆకుల సత్యనారాయణ, భాజపా ఎమ్మెల్యే

ప్రత్యేక హోదాపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తమని భాజపా ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ శాసనసభలో తెలిపారు. హోదా వస్తే ఏదో జరిగిపోతోందని చెప్పడం సరికాదన్నారు. ప్రత్యేక హోదా ప్రస్తుతం ఏ రాష్ట్రానికి పొడిగించలేదని తెలిపారు. రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించేవరకు కేంద్రం సహకరిస్తుందన్నారు. విభజన చట్టంలో లేనివి కూడా రాష్ట్రానికి కేంద్రం ఎన్నో ఇచ్చిందన్నారు. 2014-15 రెవెన్యూ లోటు లెక్కల్లో కేంద్రం, రాష్ట్రం మధ్య వ్యత్యాసం ఉందన్నారు. ఆదాయలోటు భర్తీ కోసం ఇప్పటికే కేంద్రం రూ.3,900కోట్లు ఇచ్చిందని తెలిపారు.

## అట్టుడికిన ఉభయ సభలు

లు పంపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వడంతో పాటు పెండింగ్‌లో ఉన్న విభజన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఎంపీలు వరుసగా రెండోరోజు తమ పోరాటాన్ని కొనసాగించారు. పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. విభజన హామీల అమలుపై కేంద్రం కాలయాపన చేస్తోందని విమర్శించారు. కేంద్రం న్యాయం చేసేవరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ ఆందోళనలో గల్లా జయదేవ్, తోట నరసింహం, శివప్రసాద్, మురళీమోహన్, నిమ్మల కిష్టప్ప, రామ్మోహన్‌నాయుడు, మాగంటి బాబు తదితర ఎంపీలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వేషధారణలో ఎంపీ శివప్రసాద్

చిత్తూరు ఎంపీ శివప్రసాద్ మంగళవారం ఎన్టీఆర్ వేషధారణలో ఆందోళనలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తోందని ఆవేదన చెందారు. దిల్లీ కంటే గొప్పగా అమరావతిని నిర్మిస్తామని హామీ ఇచ్చిన మోదీ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

తెదేపాతో జత కలిసిన కాంగ్రెస్..

గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న తెదేపా ఎంపీలకు కాంగ్రెస్ ఎంపీలు జత కలిశారు. రేణుకాచౌదరి, కేవీపీ రామచంద్రరావు ప్లకార్డులు పట్టుకుని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇది తెలుగువారి ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య అని రేణుకాచౌదరి పేర్కొన్నారు. విభజన హామీలను నిర్లక్ష్యం చేస్తే కేంద్రానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రాజకీయంగా ఎలాంటి విభేదాలున్నా సమస్యల పరిష్కారంలో మాత్రం కలిసి పోరాడుతామన్నారు. సమస్యల పరిష్కారంపై కేంద్రం కుంటిసాకులు చెబుతోందన్నారు. విభజన సమయంలో ఓటు వేసిన భాజపా నేతలు ఇప్పుడు కాంగ్రెస్‌పై నెపం నెట్టుతున్నారని విమర్శించారు. కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ సమస్యలపై తాను తెదేపా కంటే ముందు నుంచే పోరాడుతున్నానని స్పష్టం చేశారు. పార్లమెంటు స్ట్రీట్‌లో వామపక్షాలు సైతం ఆందోళన చేపట్టాయి.

అట్టుడికిన ఉభయసభలు..

పార్లమెంటు వెలుపల ఆందోళనలు కొనసాగుతుండగా.. లోపలా అదే వేడి కొనసాగింది. పార్లమెంటు ఉభయసభలు ప్రారంభం కావడం మొదలు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ఆందోళన కొనసాగించారు.

ఎంపీల నిరసనతో రాజ్యసభ వాయిదా

రాజ్యసభ బుధవారానికి వాయిదా పడింది. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలంటూ తెదేపా ఎంపీలు చేపట్టిన నిరసన తీవ్రతరమైంది. విభజనహామీలు నెరవేర్చేవరకు పోరాటం ఆపేది లేదన్న ఎంపీలు తమదైన శైలిలో పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ మధ్యాహ్నం తిరిగి 3.30గంటలకు రాజ్యసభ ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు ప్లకార్డులు పట్టుకొని నిరసన గళం విన్పించారు. ప్రత్యేక హోదాపై తెదేపా ఎంపీలు నిరసన తెలపగా.. పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంపై కాంగ్రెస్ సభ్యులు చర్చకు పట్టుబట్టారు. దీనిపై రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ కురియన్ స్పందిస్తూ.. ప్లకార్డులు ప్రదర్శించవద్దని ఎంతగా విజ్ఞప్తి చేసినా వినకపోవడంతో రాజ్యసభలో గందరగోళం నెలకొంది. దీంతో ఆయన సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్టు వెల్లడించారు.

లోక్‌సభలోనూ కొనసాగిన వాయిదాల పర్వం..

అటు లోక్‌సభలోనూ వాయిదాల పర్వం కొనసాగింది. తొలిరోజు మాదిరిగానే సభ వాయిదా పడుతూ వచ్చింది. సభ ప్రారంభం కాగానే విభజన సమస్యలపై తెదేపా ఎంపీలు, రిజర్వేషన్ల కోటా పెంపు అంశంపై తెరాస సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభమైన తర్వాతా ఆందోళన కొనసాగడంతో గందరగోళం నెలకొంది. ఈ పరిస్థితుల మధ్యే సభను నిర్వహించేందుకు చేసిన ప్రయత్నం విఫలమైంది. తెలుగు ఎంపీలు బిగ్గరగా నినాదాలు చేయడంతో సభను నిర్వహణ కష్టమైంది. దీంతో స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేశారు.

## గుజరాత్‌లో ఘోర ప్రమాదం..

26మందికి పైగా మృతిచెందగా.. చాలామంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని సహాయచర్యలు చేపట్టారు. చెల్లాచెదురుగా పడివున్న మృతదేహాలతో ఆ ప్రాంతమంతా భీతావాహంగా మారింది. ట్రక్కు దాదాపు 60 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులకు ఘటనాస్థలిలో ఉన్న అంబులెన్సుల్లోనే చికిత్స నిర్వహిస్తున్నారు. ట్రక్కు బోల్తా పడటంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. మరికొన్ని మృతదేహాలు నాలాలో పడిపోవడంతో క్రేన్ సాయంతో వాటిని వెలికితీస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ట్రక్కు కింద క్షతగాత్రులు చిక్కుకుపోయారని దాంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## మహిళామణులకు తెలంగాణ ప్రభుత్వ అవార్డులు

చేసిన సెలబ్రేషన్స్ కమిటీ.. ఈ అవార్డుల జాబితాను రూపొందించింది. ఈ అవార్డులకు ఎంపికైన 20 మంది మహిళలను ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న రూ.లక్ష నగదు రివార్డుతో సత్కరించనుంది.

రంగం పేరు, వివరాలుః

విద్యా రంగానికి కవిత దరియాని, (వీసీ- జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ కళాశాల), క్రీడారంగానికి అరుణా రెడ్డి, (ప్రపంచ జిమ్నాస్టిక్స్‌లో కాంస్య పతకం), వైద్య రంగానికి డాక్టర్ సత్యలక్ష్మి, (సంచాలకులు, నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ న్యాచురోపతి- పుణె), సాహిత్య రంగానికి చక్రవర్తుల లక్ష్మీనర్సమ్మ (పద్యకవిత్వం, అభినవ మొల్ల), డాక్టర్ సిరి, (బాలసాహిత్యం కోసం కృషి), నృత్య రంగానికి మంజులా శ్రీనివాస్ (శాస్త్రీయ నృత్యం), సంగీతానికి నిత్య సంతోషిణి (శాస్త్రీయ సంగీతం, నేపథ్య గాయని), చిత్రలేఖనం - కవితా దేవుస్కర్ (చిత్రలేఖనంలో ప్రతిభ), సినిమా - నందినీ రెడ్డి (చిత్రనిర్మాణం, దర్శకత్వం), జానపద సంగీతం - ఝాన్సీ (జానపద సంగీతంలో ప్రతిభ), ఉద్యమ గానం - ఈదునూరి పద్మ (తెలంగాణ ఉద్యమ గానం), ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు - రాజ్యలక్ష్మి (వడ్డెర కూలీలకు ఉపాధి అవకాశాలు), జర్నలిజం - లతాజైన్ (మహిళ సమస్యలపై కథనాలు), సౌమ్య నాగపురి - (పలు సామాజిక అంశాలపై కథనాలు), ప్రొఫెషనల్ సేవలు - సుప్రియ సనం (హైదరాబాద్ మెట్రో రైలు తొలి మహిళా డ్రైవర్), సరిత - దిల్లీ ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్, మహిళా సాధికారత - యాప భద్రమ్మ (మహిళా సంఘాలను ప్రోత్సహించారు), వ్యవసాయం - బొగ్గం జయమ్మ - (అధునాతన వ్యవాసాయం), ప్రజా ప్రాతినిథ్యం - శైలజ (సర్పంచి కొత్తపల్లి గ్రామం- గ్రామాభివృద్ధికి కృషి), సామాజిక సేవ గంద్ర రమాదేవి (సమస్యల్లో ఉన్న మహిళలకు సాయం)

## ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష

రాహుల్ గాంధీ మద్దతు పలికారు. ఏపీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతానని చెప్పారు రాహుల్. ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వాల్సిందేనని... ఆ బాధ్యత కేంద్రానిదేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామన్నారు.

దీక్ష రెండు రోజుల పాటూ కొనసాగనుంది. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, ఎంపీ కేవీపీతో పాటూ ముఖ్య నేతలు పాల్గొన్నారు. అలాగే వామపక్షాలతో పాటూ ప్రజా సంఘాలు కూడా సంఘీభావం తెలిపాయి. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీల్ని బీజేపీ తుంగలో తొక్కిందని మండిపడ్డారు కాంగ్రెస్ నేతలు. ఏపీకి వెంటనే ప్రత్యేక హెూదాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, మాజీ కేంద్రమంత్రి పల్లంరాజు సహా పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎన్‌బి కుంభకోణంలో ప్రకంపనలు..

వ్యాపారి నీరవ్ మోదీ, అతడి మేనమామ ముకుల్ ఛోక్సీలు పంజాబ్ నేషనల్ బ్యాంకును 12 వేల కోట్ల మేర మోసగించి విదేశాలకు పారిపోయిన సంగతి తెలిసిందే. ఈ కుంభకోణంపై దాఖలైన పలు కేసుల్లో సీబీఐ అధికారులు ఇప్పటి వరకు దాదాపు 20 మందిని అరెస్టు చేశారు.

## అసెంబ్లీలో గన్‌కల్చర్!

చేరుకోగలిగారు. సమావేశాల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడేందుకు వచ్చిన సమయంలో అక్కడి కెమెరాల్లో కుర్తా జేబులో తుపాకీ ఉన్న దృశ్యాలు నమోదయ్యాయి. అనంతరం ఎమ్మెల్యే తన నివాసానికి వెళ్లి తుపాకీని ఇంట్లో పెట్టి తిరిగి అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఈ ఘటనపై భాజపా ఎమ్మెల్యే ఘన్‌శ్యామ్ స్పందించారు. అసెంబ్లీలో ఓ ప్రజాప్రతినిధే భద్రతా ప్రమాణాలను ఉల్లంఘించడం బాధాకరమని పేర్కొన్నారు. మరోవైపు దీనిపై సదురు ఎమ్మెల్యే వివరణ ఇచ్చుకున్నారు. నాపై చాలా సార్లు దాడులు జరిగాయి. అందుకే లైసెన్స్‌డ్ రివాల్వర్‌ను ఎప్పుడూ నా వద్దే ఉంచుకుంటా. అయితే అసెంబ్లీ సమావేశాలకు వచ్చే ముందు ఆ విషయాన్ని గమనించలేదు. తుపాకీ నా వద్ద ఉందని తెలియగానే వెంటనే ఇంటికి వెళ్లి దాన్ని అక్కడ పెట్టి తిరిగి అసెంబ్లీకి వచ్చాను అని వివరించారు. రివాల్వర్‌ను మెటల్ డిటెక్టర్ గుర్తించకపోవడం దారుణం. ఇది భద్రతా వ్యవస్థలో లోపాన్ని తెలియజేస్తోంది. ఈ ఘటనతో అసెంబ్లీకి కల్పిస్తున్న భద్రతపై అనుమానాలు నెలకొన్నాయి అని ఓ సీనియర్ అధికారి తెలిపారు.

# జాతీయస్థాయి అథ్లెటిక్ గోల్డ్‌మెడలిస్టు అండిబోయిన లక్ష్మీకి అభినందనలు



గాజువాక: ప్రముఖ న్యాయవాది, జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారిణి, గోల్డ్ మెడలిస్టు అండిబోయిన లక్ష్మీకి ఘనంగా సత్కరించి, అభినందనలతో ముంచేత్తారు. ఈ నెల 9,10,11 తేదీలలో థాయ్‌లాండ్‌లో జరుగనున్న అంతర్జాతీయ అథ్లెటిక్స్ గేమ్స్‌లో పాల్గొనేందుకు వెళుతున్న సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించి, అభినందనలను తెలిపారు. జీవీయంసీ 52వ వార్డులో పెదగంట్యాడ వుడాకాలనీలో జింక్ బాక్సింగ్ క్లబ్ అధ్యక్షులు అండిబోయిన అప్పారావు, కోచ్ టి.వి.రమణ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర బాక్సింగ్ అషోసియోషన్ ప్రధాన కార్యదర్శి మంగా వరప్రసాద్, ఏవికె విధ్యాసంస్థల అధినేత పంపాన అర్జునరావులు పాల్గొని మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించి విశాఖకు, రాష్ట్రానికి పేరు తెచ్చారని కొనియాడారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో కూడా గోల్డ్ మెడల్స్ సాధించి దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఒక ప్రక్క న్యాయవాది వృత్తి కొనసాగిస్తూ, మరోప్రక్క ఇల్లాలిగా సేవలను అందిస్తూ, క్రీడా రంగంలోకూడా రాణించడం గొప్పవిషయమని కొనియాడారు. గోల్డ్‌మెడలిస్టు అండిబోయిన లక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించడమే లక్ష్యమని, తప్పకుండా గోల్డ్ మెడల్ సాధిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా బాక్సింగ్ అషోసియోషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బాక్సిర్ కె.నూకరాజు, నెల్లి సాధురావు, పరదేశి, దొమ్మెటి రమణారావు, అండిబోయిన అప్పారావు, బాక్సింగ్ క్లబ్ కోచ్‌లు శ్రీను, బుజ్జి, రమేష్‌కృష్ణ, పవన్, వెంకట్, నవ్యచేతన మహిళా సంఘం కార్యదర్శి నడిగట్ల పైడికొండ, సంఘం సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

# దళిత సంక్షేమం, అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష



విజయనగరం : విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం సాయంత్రం దళిత సంక్షేమం, అభివృద్ధి - ప్రీ బడ్జెట్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో దళిత, గిరిజన పార్టీ ప్రతినిధులు, పార్టీలకు అతీతంగా వివిధ సంఘాల దళిత గిరిజన నాయకులు పాల్గొన్నారు. దళితులు, గిరిజనులు కొరకు బడ్జెట్‌లో చేయవలసిన కేటాయింపులు, ఇతర విషయాలపై చర్చించి అభిప్రాయాలు తెలుసుకోవడానికి ఈ విదంగా దళిత , గిరిజన సంక్షేమం అభివృద్ధి కోసం సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. విజయనగరం జిల్లా నుండి దళిత, గిరిజన ప్రతినిధులు జెడ్పీ చైర్మన్ శోభ స్వాతి రాణి, ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు వంట సామగ్రి వస్త్రాలు పంపిణీ



గాజువాక : జీవీయంసీ 50వ వార్డులో ఆదివారం జరిగిన అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు శ్రీ సత్యసాయి సేవ సమితి, ఓ ఆప్టెక్స్ సంయుక్త పర్యవేక్షణలో రూ. 1000ల విలువ చేసే వంటసామగ్రి, వస్త్రాలను మంగళవారం అందజేసారు. సత్యసాయి సేవ సమితి, ఓ ఆప్టెక్స్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కనీస ధర్మమని, ఉన్నవారు ఉన్నంతలో అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు చేయూత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదగంట్యాడ తాహాశీల్దార్, మాజీ విశాఖమేయర్ పులుసు జనార్ధనరావు, గాజువాక వర్తక సంఘం అధ్యక్షులు తిప్పల చినఅప్పారావు, తెదేపా నాయకులు దొడ్డిరమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సత్యదేవుని హుండీల లెక్కింపు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి హుండీల లెక్కిపు కార్యక్రమం నేడు ఉదయం 7-30 ని.లకు లెక్కింపు జరుగును.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈవో,చైర్మెన్, పాలక మండలి సభ్యులు, వ్రత పురోహితులు,ఆలయ అర్చకులు,ఆలయ అధికారులు పాల్గొంటారు.

### గీతంలో సాంస్కృతిక రాయబారులుగా

# సింగపూర్ విద్యార్థులు



సాగర్‌నగర్ : అంతర్జాతీయ సంబంధాల మెరుగుకు విద్యార్థుఉ సాంస్కృతిక రాయబారులుగా వ్యవహరించాలన్న ఉద్దేశ్యంతో సింగపూర్ ఎన్‌జీ ఆన్ పాలిటెక్నిక్ విద్యాలయం విద్యార్థులు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులతో గడపడానికి సోమవారం విశాఖ చేరుకున్నారు. సింగపూర్ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, గీతం ఫిన్‌టెక్ అకాడమి కో-ఆర్డినేటర్ లెబన్ జాన్సన్ సింగపూర్ విద్యార్థులతో సమావేశం అయ్యారు. సింగపూర్ ఎన్‌జీ ఆన్ పాలిటెక్నిక్ కళాశాల ఫ్యాకల్టీ సభ్యులు లిండా, ఆనంద్ మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాల ద్వారా ఒకరి సంస్కృతి మరొకరికి తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. విశాఖలో పర్యాటక ప్రాంతాలను సందర్శించడంతో పాటు భారతదేశ చరిత్ర, రాజకీయ అంశాలు, సాంకేతిక ప్రగతిని తెలుసుకోవడానకి తమ విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు.

కార్యక్రమంలో గీతం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ డాక్టర్ కె.పి.కిషన్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమస్యలకు పరిష్కారం చూపాలి

## వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వ రరావు




సదస్సునుద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ నాగేశ్వర రావు

విశాఖపట్నం : సామాజిక సమస్యలకు పరిష్కారం చూపే దిశగా పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం సెంటర్ ఫర్ సోషల్ ఎక్స్‌క్లూజన్, ఇంక్లూజివ్ పాలసీ స్టడీస్ నిర్వహించిన 'విజువలైజింగ్ ఎక్స్‌క్లూజన్-అనలైజింగ్ డాక్యుమెంటరీ ఫిలింస్' ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సాంఘిక అంశాలు, సంఘటనలు తెరపైకి తీసుకువచ్చి ప్రజలకు తెలియజేసే విధంగా చిత్రాలు నిలుస్తాయన్నారు. వీటిపై సమీక్ష చేయడం మంచి పరిణామమన్నారు. ఇటువంటి సదస్సులు అరుదుగా జరుగుతాయన్నారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను తెలియజేయడానికి ఇవి ఉపకరిస్తాయన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ మార్పును సాధించాలన్నారు. సమానత్వ సమాజాన్ని నిర్మించాలన్నారు. దృశ్యరూపాలు ఎంతో ప్రభావవంతమైన సందేశాన్ని అందిస్తాయన్నారు. వాస్తవికతను చూపే విధంగా నిలుస్తాయన్నారు. కేంద్రం సంచాలకులు ఆచార్య పి.డి సత్యపాల్ మాట్లాడుతూ భౌగోళిక, భాష ప్రాతిపదికన నేటికీ వేరుచేయడం జరుగుతోందన్నారు. దేశంలోని పది లక్షల గ్రామాలలో కుల ప్రాతిపదికన విభజన నేటికీ దర్శనమిస్తోందన్నారు. దేశంలో ఏడు దశాబ్దాలు గడచినా వివక్ష కొనసాగుతోందన్నారు. రెండు రోజుల్లో ఐదు చిత్రాలను సమీక్షించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రముఖ సామాజిక చిత్ర దర్శకులు ఆర్.ఆర్ శ్రీనివాసన్, రూపేష్ కుమార్‌లను సత్కరించారు. కార్యక్రమంలో కేంద్రం సిబ్బంది, వర్సిటీలోని వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల

# నిరాహారదీక్షలు విరమణ

## ఛలో విజయవాడను జయప్రదం చేయండి



విశాఖపట్నం : విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత రెండు రోజులు నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేస్తున్న నిరవధీక్షలను రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు విరమించారు. ఈ దీక్షలను సిఐటియు నగర ఉపాధ్యక్షులు జి.ఎస్.రాజేశ్వరరావు, జిల్లా ముఠావర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి ఎం.సుబ్బారావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధానకార్యదర్శి సాగర్, జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి టి.నూకరాజులు నిమ్మరసంఇచ్చి దీక్షలను విరమింపజేసారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఛలో విద్యుత్‌సౌధ (విజయవాడ) కార్యక్రమం ఉన్నందున్న దీక్షలను విరమించడం జరిగిందన్నారు. ప్రభుత్వం కార్మికసంఘాల ఐక్యవేదికను చర్చలకు పిలవకుండా కాలయాపన చేస్తుంది. ప్రభుత్వ వైఖరిని నిరశిస్తూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్లు సమానపనికి సమానవేతం చెల్లించాలని, థర్డ్‌పార్టీ విధనాన్ని, పీస్‌రేట్ పద్ధతిని రద్దుచేయాలని, ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబాలకు 20లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, ఉద్యోగభద్రత కల్పించాలని కోరుతూ మార్చి7న ఛలో విధ్యుత్‌సౌధ కార్యక్రమానికి పిలుపు నిచ్చిందన్నారు.

# వర్సిటీకి నిధులు సమీకరణ

- స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీలో విద్యార్థులకు ప్రైజ్ ఏర్పాటు చేయాలని
- రూ 4.5 లక్షలు అందించిన పూర్వవిద్యార్థులు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీకి పూర్వ విద్యార్థులు రూ 4.5 లక్షలు నిధులను అందించారు. 1975-77 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు మూడు ప్రైజ్‌లు ఏర్పాటు చేయాలని ఈ నిధులను అందజేశారు. మంగళవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావును కార్యాలయంలో కలసి నిధులకు సంబంధించిన డి.డిలను అందజేశారు. 1975-77 బ్యాచ్ విద్యార్థుల పేరుమీదుగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇనార్గానిక్ అండ్ అనలిటికల్ కెమిస్ట్రీ, డిపార్ట్‌మెంట్ ఆర్గానిక్ కెమిస్ట్రీ,ఫుడ్స్, డ్రగ్స్, వాటర్ అనాలసిస్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్, న్యూక్లియర్ అండ్ కెమికల్ ఓషనోగ్రఫీ విభాగాలలో ప్రథములుగా నిలచిన విద్యార్థులకు మూడు ప్రైజ్‌లను అందించాలని వర్సిటీని కోరారు. స్నాతకోత్సవం నిర్వహించే సమయంలో వీరికి అవార్డులను అందించాలని కోరారు.

కార్యక్రమంలో ఏయూ ఇనార్గానిక్ అండ్ అనలిటికల్ కెమిస్ట్రీ పూర్వ ఆచార్యులు ఏ.ఎం ఉమాబాల, డాక్టర్ పి.అరుణ దేవి, ఏ.ప్రసాద్ తదితరుల పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరుబాట

## ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు




విశాఖపట్నం : రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోరుబాట పట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం సీతమ్మధారలోని నార్ల వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ మహా విశాఖ నగరశాఖ నూతన కార్యవర్గంతో ఆయన ప్రమాణస్వీకారం చేయించారు. ముందుగా సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరకు త్రి బెడ్‌రూమ్ ఇల్లు సాధించే వరకు విశ్రమించని పోరు సాగిస్తామన్నారు. ఇప్పటికే మండల కేంద్రాల్లో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇళ్లస్థలాలు, ఇళ్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోందని అర్బన్ విషయానికి వచ్చేటప్పటికీ పాలకులకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. పాత జీఓ ప్రకారమే అక్రిడేషన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం ప్రకటించారు.

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఆటవిడుపుగా ఈనెల 17వ తేదీన వైశాఖి జల ఉద్యానవనంలో విళంబి నామ సంవత్సర ఉగాది సంబరాలను నిర్వహిస్తున్నట్లు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విలేఖరులకు రైల్వే పాస్‌లు జారీ చేయాలని, అక్రిడిటేషన్ జర్నలిస్టులు రాయితీపై ఏసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించాలని, ఆర్టీసీ బస్సుల్లో ప్రత్యేకంగా రెండు సీట్లు కేటాయించాలని, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు కనీసం నెలకు 5వేల రూపాయల పింఛన్ మంజూరు చేయాలని, అక్రిడేషన్, అటాక్స్ కమిటీలు తక్షణం ఏర్పాటు చేయాలని, చిన్న పత్రికలు, వార, పక్ష, మాస పత్రికలకు ప్రకటనలు జారీ చేయాలని కోరారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి ఎస్.అనురాధ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కొత్త కార్యవర్గం వినూత్నమైన కార్యక్రమాలను అమలు చేయనుందని, ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

**ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం**

ఈ సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖ నగరశాఖ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది.

అధ్యక్షులుగా పి.నారాయణ్, కార్యదర్శిగా ఎస్.అనురాధ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డి.రవికుమార్, కోశాధికారిగా ఎ.సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా ఎం.కె.సునీల్ కుమార్, పి.సూర్యప్రసాదరావు, ఎన్.రామకృష్ణ, బి.వి.ఎస్.ఆర్.మూర్తి, కె.నారాయణరాజు, కె.మురళీకృష్ణ, కె.గోపి కిషోర్ రాజా, కె.సత్యనారాయణ, మంగు శ్రీనివాసరావు, శివప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా ఎ.భాస్కరరావు, ఎం.ఉదయ్ కుమార్, జి.రాంబాబు, ఎం.ఎ.ఎన్.పాత్రుడు, జి.శ్రీనివాసరావు, పి.నాగేశ్వరరావు, ఎం.ఇజ్రాయిల్, కార్యవర్గ సభ్యులుగా ఎం.వి.రాజశేఖర్, చాగంటి శివరాం, టి.కృష్ణమూర్తి, ఇ.ఈశ్వరరావు, ఎం.వి.ఆర్.మణిధర్, కె.ప్రభాకరరావు, కె.కృష్ణవేణి, బి.రాముడు, పి.చిన్నికృష్ణ, పి.రవికుమార్, వై.ఆర్.ఎస్.ఎస్.కుమార్, పి.వి.ఎస్.రాజు, ఎస్.వి.రాము ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగరశాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఉప సంపాదకుల అసోసియేషన్ అధ్యక్షులు జి.జనార్థనరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.వెంకటేష్, బి.ఈశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.ఆనందరావులు పాల్గొన్నారు.

# చట్టాలపై మహిళలు అవగాహన కల్గి వుండాలి




గాజువాక: మహిళలు చట్టాలపై అవగాహన కల్గి వుండాలని, అన్ని రంగాలలో రాణించాలని స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ సి.ఐ. టి. లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఉక్కునగరం సి.ఐ.టి.యు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో "మహిళలు-భద్రత" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ మహిళలలో చైతన్యం పెరగాలని, చట్టాల పట్ల అవగాహన కల్గి వుండాలని అన్నారు. సమస్యల పట్ల ఐక్యత ప్రదర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా కమిటీ ఆద్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సంరద్భంగా నేషనల్ అథ్లెటిక్‌లో గోల్డ్ మెడల్ సాధించిన అంజమ్మను ఘనంగా సత్కరించారు. జి.పుష్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు విమల, డి.వాణి, డి.శ్రీలత, కె.జనార్ధనమ్మ, ఉష, ఎన్.రామలక్ష్మి, టి. ఈశ్వరి, కె.వాణి తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## విప్లవాత్మక మార్పు

ప్రాంతీయ పార్టీలలో ములాయం, లాలూ, కరుణానిధి, పవార్ (జాతీయ స్థాయి ప్రాంతీయ నేత) వంటి పాత నాయకులు వెళ్ళి కొత్తతరం ముందుకువచ్చింది. ఈ కొత్త తరాన్ని నడిపించే ఆమోదయోగ్యమైన నేత లేరు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ పిలుపునకు ఉత్సాహజనకమైన స్పందన వస్తున్నది. తెలంగాణ ఉత్తర దక్షిణాల సంగమ స్థలి. కేసీఆర్ హిందీ, ఇంగ్లిష్ భాషలలో దిట్ట. ఉత్తరాది, దక్షిణాది నాయకుల సౌహార్దతను పొందగల యోగ్యులు. కేసీఆర్ కేంద్ర బిందువుగా ప్రాంతీయ కూటమి ఆవిర్భవించడం చారిత్రక అవసరం. బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పడాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు అత్యంత ప్రాధాన్యం గలది. కేసీఆర్ ప్రకటన రెండు జాతీయ పార్టీల పట్ల లేదా కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపైన విసుగుపుట్టి ఆవేశంతో చేసింది కాదు. గతంలో కేసీఆర్ తెలంగాణ ప్రజల సమస్యకు రాష్ట్ర ఏర్పాటే శాశ్వత పరిష్కారమని ఏ విధంగానైతే విశ్లేషణ చేసి నిర్ధారించుకొని ఉద్యమించారో, ఇప్పుడు కూడా అదేవిధంగా దేశ సమస్యలు పరిష్కరించడానికి, రాష్ట్రాల ఆకాంక్షలు తీర్చడానికి తార్కిక పరిష్కారంగా జాతీయ రాజకీయాలకు కొత్తరూపు ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చారు. దేశ రాజకీయాలను మార్చాలని పిలుపు ఇచ్చిన సందర్భంగా కేసీఆర్ లేవనెత్తిన అంశాలు ఆలోచించదగినవి. అధికార కేంద్రీకరణ మూలంగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నాయి. విదేశాంగం, రక్షణ వంటి అంశాలు కేంద్రం నిర్వహించడంలో ఔచిత్యం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో స్థూల దిశానిర్దేశం చేయవచ్చు. కానీ రాష్ట్రాల స్థాయిలో నిర్వహించుకోదగిన అనేక అంశాలను గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల పాలనావ్యవస్థ కుంటుపడిపోతున్నది. రాష్ట్రాల మధ్య నదీజలాలు పంపిణీ చేయడానికి ఏండ్లకొద్దీ కాలయాపన జరగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే. ఢిల్లీలోని పార్టీ పెద్దలు నయా జమీందారుల్లా వ్యవహరిస్తారని జాతీయ రాజకీయ పక్షాల్లోని సీనియర్ నాయకులు వాపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రులు ప్రధానిని కలువలేక తిరిగివచ్చిన ఉదంతాలున్నాయి. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి గత డబ్బై ఏండ్లుగా పాలనా వ్యవస్థ మొద్దుబారిపోవడం వల్ల అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉద్యమాలు చెలరేగుతున్నాయి. వ్యవస్థలు విశ్వసనీయతను కోల్పోయే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కేసీఆర్ సూచించినట్టు ప్రాంతీయ పార్టీలు ఏకమై, సహకార సమాఖ్య నిర్మాణం దిశగా అడుగులువేయడం తక్షణావసరం. దేశానికి సమాఖ్య స్వరూపం ఇవ్వడమే ప్రాంతీ య పార్టీల అంతిమ లక్ష్యం కాదు. దేశ సమస్యలను మౌలిక పరిష్కారాలు సాధించాలని కేసీఆర్ భావిస్తున్నారు. ముఖ్యంగా దేశానికి ఆయువుపట్టు అయిన వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించాలని సూచించారు. కేంద్ర పాలకులు ఇంతకాలం వ్యవసాయ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేశారు. ఉత్తరాదిన రాజస్థాన్, హర్యానా మొదలుకొని ఉత్తర ప్రదేశ్ వరకు జాట్లు భారీ ఎత్తున ఉద్యమాలు చేపట్టారు. ఇప్పటికీ ఉత్తరాదిన జాట్ వర్గం కుతకుతలాడుతున్నది. గుజరాత్‌లో పటేల్ వర్గం, మహారాష్ట్రలో మరాఠాలు ఆందోళన బాట పట్టారు. తమిళనాడులో జల్లికట్టు ఆందోళనకు కారణం రైతు వర్గంలోని అసంతృప్తి కారణమనే అభిప్రాయం ఉన్నది. అనేక కరువు పీడిత ప్రాంతాల్లో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఇంతటి తీవ్ర సంక్షోభాన్ని కేంద్ర పాలకులు ఆశ్చర్యకరం. ఈ నేపథ్యమే తెలంగాణ నమూనాను ముందుకు తెస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మౌలిక సమస్యల పరిష్కారానికి పూనుకున్నారు. విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించడం, నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం, భూరికార్డుల ప్రక్షాళన, భూసార పరీక్షలు, రైతుల రుణ మాఫీతోపాటు, పెట్టుబడి తోడ్పాటు, గిడ్డంగుల నిర్మాణం వ్యవసాయాధికారుల సలహాలు మొదలైనవన్నీ వ్యవసాయ సంక్షోభాన్ని తీర్చడానికి చేపట్టిన చర్యలే. రైతు సమితులు, పంట కాలనీల ఏర్పాటు, పంటకొనుగోలు-ప్రాసెసింగ్ వ్యవస్థ నిర్మాణం మొదలైనవన్నీ రైతు సాధికారతకు బాటవేసేవే. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయరంగంలో వస్తున్న మార్పు దేశానికి ఆదర్శప్రాయమైంది. తెలంగాణలో చేపట్టిన విప్లవాత్మక మార్పులను ప్రాంతీయ రాజకీయ శక్తుల తోడ్పాటుతో దేశవ్యాప్తంగా అమలుచేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సమస్యలను ఒక రాష్ట్రంగా ఒంటరిగా పరిష్కరించుకోలేని క్రమంలో సమిష్టి యత్నానికి పూనుకోవలసి వస్తున్నది.

# అంగరంగ వైభవంగా శ్రీ చింతాలమ్మ తల్లి అనుపు మహోత్సవం



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న గవర అప్పారావు

సబ్బవరం: మండలంలోని అసకపల్లి పంచాయితీలోని ఎరుకునాయుడుపాలెం గ్రామంలో ప్రజల ఆరాధ్య దైవం అయిన భక్తులు కోర్కెలు తీర్చే చల్లని తల్లి శ్రీ చింతాలమ్మ తల్లి పండగ మంగళవారం అనుపు మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మ వారికి ఉదయం 4గంటల నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ అనుపు మహోత్సవంలో ఆలయ ధర్మ కర్త భరిణికాన సాయి నాథ రావు, జిల్లా రూరల్ టీడీపీ ఉప అధ్యక్షుడు గవర అప్పారావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలని అన్నారు. ఆ తల్లి దయ పొందాలంటే భక్తి భావంతో వుండా లన్నారు. సాయంత్రం 7గంటలకు పలు సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మెంబరు ఈపు అప్పలరాజు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా నూకాలమ్మవారి చాటింపు

భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత నూకాలమ్మ వారి చాటింపు ఉత్సవం ఘనంగా జరిగింది .శనివారం అర్థరాత్రి ఒంటి గంట కు ఆలయం నుంచి అమ్మవారి ప్రతి రూపం తంగేటి పూలతో అలకరించి పూజారి చౌదరీ సత్యరాజ్ ఆలయం లో గరగకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్కడ నుంచి డప్పు వాయిద్యాలు తో బోయివిది ,ఎగువపేట,దాసరికాలు,చెక్క బజన, కోలాటాలతో అమ్మవారి ఊరేగింపు మొదలై నూకాలమ్మ గుడి వీధి,బ్రహ్మన వీధి,సుందరావు వీధి ,శివాలయం వీధి,చిన్నబజార్ మీదుగా తెల్లవారి ఐదు గంటలకు పాత బస్ స్టాండ్ వద్ద జి.వి.ఎం.సి లాల్ బహదూర్ శాస్త్రి మార్కెట్ లో ఉన్న చదును పట్టు వద్ద కు ఊరేగింపు తెచ్చి వుంచారు. అక్కడ అమ్మవారిని తొళేళ్లు వరకూ ఉంచుతామని ఆలయ పూజారి చౌదరి సత్యరాజు తెలిపారు.

ఈ ఉత్సవంలో ఆలయ దర్శకర్త ల మండలి అధ్యక్ష్యులు కాసారపు.నాగరాజు, ఆలయ కార్య నిర్వహణాధికారి కీర్తి,శ్రీనివాసరావు,సిబ్బంది రాజు , ఆలయ పూజారులు చౌదరి.సత్యరాజు,చౌదరి నాగ వెంకటేష్, భీమిలి జోన్ టి,డి,పి. అధ్యక్షులు గంటా. నూకరాజు, ఉత్సవ కమిటీ అద్యక్షులు వాసుపల్లి. కొండబాబు, ప్రధాన కార్యదర్శి గిడుతూరి.శ్రీనివాసరావు ,కోశాధికారి పలుకూరి.శ్రీనివాసరావు, అర్గ నైజింగ్ సెక్రటరి , గాడు.అప్పలనాయుడు (ఆనంద్), కో ఆర్డినేటర్ , కాసరపు.పెద్ద ఎల్లాజీ అమ్మ వారి భక్తులు ఉత్సవ కమిటీ సభ్యులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# తగరపువలసలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భీమునిపట్నం : తగరపువలస డివిజన్ లో ఆంధ్రా బ్యాంకు నుండి ఈ సేవా మీదుగా మెయిన్ రోడ్ వరకూ సి.సి.రోడ్ మరియు రాజవిది రామ కోవెల వరకూ సి.సి.రోడ్, కాలువ నిర్మాణానికి గంటా ప్రతినిధి సి.హెచ్. విజయ్ బాబు శంకు స్థాపన చేశారు, అనంతరం పదవతరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన కిట్ లను పంపిణి చేశారు .ఈ కార్యక్రమం లో ఎం.పి.పి యరబాల క్రిష్ణవేణి , మండల టి..డి.పి.పార్టీ అధ్యక్షులు డిఎన్ ఎ రాజు, జిల్లా కమిటీ అద్యక్షులు గాడు వెంకటప్పడు ,తగరపువలస టి.డి.పి డివిజన్ అద్యక్షులు కొప్పల రమేష్ ,జిల్లా తెలుగు మహిళాధ్యక్షురాలు కురిమిన .లీలావతి, నాయుకులు యరబాల. అనిల్ ప్రసాద్ ,కొప్పల క్రిష్ణ,రవ్వ.వెంకటరావు చిలకా. నర్సింగరావు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువ

-స్పెషల్ డిప్యూటీ కలక్టర్ కె.బాలాత్రిపురసుందరి

విజయనగరం: మానవజాతి మనుగడకు మూలాధారం మగువ అని స్పెషల్ డిప్యూటీ కలక్టర్ మరియు ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ కె.బాలాత్రిపురసుందరి అన్నారు. ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేసిన మహిళాదినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ అనురాగాన్ని పంచడంలోను, త్యాగం చేయడంలోను, ఔన్నత్యంలోను మహిళలకు ఎవరూ సాటిరారని అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ మైనేని కృష్ణకుమారి మాట్లాడుతూ ఆడవాళ్లు మగవాళ్లతో అన్నింటిలోను సమానమేనని, చిన్నతనం నుండి పిల్లలకు ఆడవారిని గౌరవించే సంస్కృతిని అలవాటు చేయాలని, వరకట్నం వంటి దురాచారాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. హర్యానాకు చెందిన ప్రముఖ షూటర్ మనూభకర్ స్వర్ణ పతకం సాధించిందని, అటువంటి వారినిస్ఫూర్తిగా తీసుకుని ఎదగాలని అన్నారు.

ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలక్టర్ కె.బాలాత్రిపురసుందరి, ప్రముఖ వైద్యులు డాక్టర్ మైనేని కృష్ణకుమారి, 28వ వార్డు కౌన్సిలర్ పిన్నింటి కళావతిలను ఎలయన్స్‌క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్నహైందవి, కె విమలారాణి, ఎం సుభద్రాదేవి, గోటేటి హిమబిందు, పాఠశాల కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్.ఆర్.బి ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

విజయనగరం: ఆంధ్రప్రదేశ్ బి.సి.సంక్షేమ శాఖ గురజాడ అప్పారావు ఏపి.బిసి స్టడీ సర్కిల్ నందు ఆర్.ఆర్.బి నిర్వహించు అసిస్టెంట్ లోకో పైలెట్(ఏఎల్‌పి) మరియు టెక్నీషియన్స్ గ్రేడ్-2 ఉద్యోగాలకుఅర్హులైన బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తుందని బిసి సంక్షేమ వాఖ తెలిపింది. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ చేసిన పిదప సంబంధిత ధృవపత్రం విద్యార్హతలు, కులం, ఆదాయ ధృవపత్రాల నకళ్ళను దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# కవి సమయం

## జూదం

జీవితమే - ఓ జూదం
గెల్పు - ఓటమిల ఆట
బ్రతుకు బాట ప్రయణంలో
ఎన్నుకొన్న వృత్తి - ప్రవృత్తులలో
ప్రయోజకత్వమో! - అప్రయోజకత్వమో!
వృద్ధియో - వృధాయో!
స్థాపితమో! - సమఃస్థాపితమో! ...॥జీ॥
వృత్తి నిన్ను తిండి పెట్టకపోతేను
ప్రవృత్తికి వెల్తేను.
పాముకాటు వేసేనో!
పగడయైకా, పాడెనో! ...॥జీ॥
ఈ అర్థాంగి అదృష్టమో!
నీ పిల్లల దురదృష్టమో!
నీలలాట తిలకమని
సరిపెట్టుకోవడమో! ...॥జీ॥
ఎదుగుదల ఉంటేను
ఎన్నుపోటుదారులు నిఘా లేసి ఉంటారు
తప్పద్రోవ చూపించి
నీ త్రోవను దోచుకొనేరు
ఆ, పరమార్థం తెల్సుకోలేకుంటే;
ఎదుటవాటి గెల్పుకు నాందివేసే వాడి
వైయ్యేవు
నీ బ్రతుకుబాట-ముళ్లు పోదాయెను ...॥జీ॥

రచయిత
యల్.సిద్ధు
7702977293

# పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: షష్ఠి తె.4.08; విశాఖ రా.12.44; ఉ.శే.వ.7.02వ తె.వ.5.01ల

బుధవారం 07-03-2018

a **మేషం** : భాగ స్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రము ఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. b **వృషభం** :రావల సిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచనలుంటాయి. c **మిథునం** : బంధుమిత్రుల రాకపోకలు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుస్తుంది. వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. d **కర్కాటకం** : స్త్రీలకు వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత అవసరం.యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. e **సింహం** : బంధువుల నుంచి ఒత్తిడి, మొహమాటాలు ఎదుర్కొంటారు. ఎదుటి వారిని అతిగా విశ్వసించటం మంచిది కాదని గమనించండి.. f **కన్య** : ని టు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత ముఖ్యం. ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదుటివారిని సలహా అడగడం మంచిదని గమనించండి. మీ జీవిత భాగస్వామి సలహా పాటించి లబ్ధి పొందుతారు. g **తుల** : మీ సామర్థ్యానికి ఆశించినంత ప్రతిఫలం లభిస్తుంది. స్త్రీలు దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. h **వృశ్చికం** : స్త్రీలు విలువైన వస్తువులు చేజార్చుకునే ఆస్కారం ఉంది. ఇళ్ల స్థలాలు, పొలాల అమ్మకంలో పునరాలోచన మంచిది. ఏజెంట్లకు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మినహా ఆర్థిక సంతృప్తిఉండదు. i **ధనుస్సు** : పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. j **మకరం** :రాజకీయ నాయకులు సభలు, సమావేశాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. మీ సంతానం విద్య, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. వృత్తి, వ్యాపార రంగాల వారికి సదవ కాశాలు లభిస్తాయి. k **కుంభం** : ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. వాతా ఎమవరణంలో మార్పు రైతులకు ఆందోళన కలిగిస్తుంది. వ్యవ సాయ, తోటల రంగాల వారికి వాతావరణం అనుకూలిస్తుంది. L **మీనం** :వ్యాపారాభి వృద్ధికి అహర్నిలు శ్రమిస్తారు. ఖర్చులు, చెల్లింపులలో ఏకాగ్రత వహించండి. అర్థాంతరంగా నిలిపి వేసిన పునఃప్రారంభమవుతాయి. ప్రముఖుల సహకారంతో మీ సమస్య పరిష్కారమవుతాయి. a **మేషం** : సతీసమేతంగా ఒక పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. స్త్రీలకు అకాల భోజనం వల్ల ఆరోగ్యంలో ఇబ్బందులు తప్పవు. ఎదుటివారితో మితంగా సంభాషించడం మంచిది. b **వృషభం** : పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. కిరణా, ఫ్యాన్సీ, వ్యాపారులకు కలిసివచ్చేకాలం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ ఏకాగ్రత అవసరం. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. ప్రైవేటు సంస్థలలో పొదుపు చేయటం మంచిదికాదని గమనించండి. c **మిథునం** : దీర్ఘకాలిక రుణాలు తీర్చి ఊపిరి పీల్చుకుంటారు. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. ఒక స్థిరాస్తి అమర్చుకోవాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ప్రయాణాలు అసౌకర్యాన్ని కలిగిస్తాయి. నిరుద్యోగులు ఉహాగానాలతో కాలం వ్యర్థం చేయకండి. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. d **కర్కాటకం** :మత్స్య కోళ్ళ వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. కుటుంబీకులతో కలిసి విందు వినోదాలలో పాల్గొంటారు. e **సింహం** : ఆర్థికంగా బాగుగా స్థిరపడ´తారు. రాజకీయ నాయకులు, తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. దైవ దర్శనాలలో చురుకుగా పాల్గొంటారు. ఖర్చులు అధికం. వైవాహిక జీవితంలో అనుకోని చికాకులు తలెత్తుటకు ఆస్కారం ఉంది. కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. f **కన్య** : హోటల్ తినుబండ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. స్త్రీలకు పనివారితో సమస్యలు తలెత్తుతాయి. కాని వేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. g **తుల** :స్త్రీలకు ఇరుగు పొరుగు వారి నుంచి సమస్యలు తలెత్తుతాయి. వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. h **వృశ్చికం** : మీ రాక బంధువులకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి అధికమవుతుంది. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళకువ అవసరం. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. మీ ఉన్నతిని చాటుకోవడం కోసం ధనం బాగా ఖర్చు చేస్తారు. i **ధనుస్సు** : బంధువుల రాకపోకలు అధికమవుతాయి. హోటల్ వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. j **మకరం** : నిరుద్యోగులకు ఇంటర్వ్యూ సమాచారం అందుతుంది.వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. k **కుంభం** : ధనమూలక సమస్యలు ఒక కొలికివస్తాయి. వాయిదా పడిన పనులు ఎట్టకేలకు పూర్తి చేస్తారు. విద్యార్థులకు ప్రేమ వ్యవ హారాల్లో భంగపాటు తప్పదు. ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. పదవులు సభ్యత్వాలు, బాధ్యతలు స్వీకరిస్తారు. L **మీనం** : వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కని పెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. వాతావరణంలో మార్పు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. ఆలయాలను సందర్శిస్తారు

# సంకీర్తన

# గోమాతకు వందనం



ఆవు పాలలోని వివిధ గుణాల కారణంగా ఆవు పాలను అమృతం అని చెప్పబడింది. ఆవుపాలు ఔషదాలలో ఘటకాంశంగా నిలచింది. ప్రతిరోజు మన ఆహారంలో పాల ఉత్పత్తులైన పెరుగు, వెన్న, నెయ్యి మొదలగునవి వాడబడతాయి. ఇతర ప్రాణుల మలాన్ని అశుద్ధంగా చెప్పబడినా, ఆవు పేడ మాత్రం ఎంతో శుభకరమైనదిగా చెప్పబడింది. సైన్స్ ఈ విషయాన్ని అంగీకరిస్తూ ఆవు పేడ చెడువాసన లేనిదేకాక అనుకూల శక్తిని వెల్లడిస్తుందని అని చెప్పడం జరిగింది. మొక్కలకు మరియు చెట్లకు ఆవుపేడ మంచి ఎరువుగా ఉపయోగ పడుతుంది. ఔషధాలలో ఆవు మూత్రం ఎంతో వైభ వాన్ని కలిగివుంది. పూజల్లో సైతం ఆవు మూత్రాన్ని ఉప యోగిం చడం జరుగు తుంది. గొప్ప ఔషధ గుణాలు కలిగిన గోరో జనము ఆవు నుదుటి భాగంలో ఓ సంచి లాంటి దానిలో ఉంటుంది. గోరో జనము ఆయుర్వేదం సూచించే ఓ గొప్పదైన ఔషదం. ఇన్నీ ప్రయోజనాలతో కూడిన, ఎంతో ఉపయోగాత్మకమైన ఆవుకు గోమాత అనే పేరు సార్థకమైనదే.

**పవిత్రతకు చిహ్నం:**

భారతీయులు ఆవును గోమాత అని పిలుస్తారు. గోవు పవిత్రతకు మరియు శుభానికి చిహ్నం. గోవు యొక్క పాలు, మూత్రము మరియు పేడ ఎంతో పవిత్రమైనది. ఆవును దర్శించి రోజులోని పనులు ప్రారంభించదం ఎంతో శుభశకునంగా భావించబడింది. శ్రీ కృష్ణ పరమాత్మ గోపాలకుడిగా వ్యవహరించాడని పురాణాలు చెబు తున్నాయి. ఇన్నీ ప్రయోజనాలతో కూడిన, ఎంతో ఉపయోగాత్మకమైన ఆవుకు గోమాత అనే పేరు సార్థకమైనదే.

**అందరికీ ఆప్తమిత్రుడు:**

మానవ జాతికి ఆప్తమిత్రుడు ఆవు. హజరత్ మహ్మద్ ఆవు పాలలో రసాయనం, ఆవు నెయ్యిలో అమృతముందని, దాని మాంసం తింటే రోగిస్టులవుతారని హెచ్చరించాడు. ఏసుక్రీస్తు ఒక ఎద్దును వధిస్తే ఒక మనిషిని చంపినట్లుగా భావించాలన్నాడు. గాంధీజీ గోరక్షణ స్వరాజ్య ప్రాప్తి కంటే ప్రముఖమైనదిగా పేర్కొన్నారు. గోసంతతిని కాపాడితే ఈశ్వరుడు సృష్టించిన ప్రాణకోటిని రక్షించినట్టే.. స్వామి దయానంద సరస్వతి గోకరుణా నిధిలో ఒక ఆవు తన జీవన కాలంలో లక్షల మందికి పైగా ఒక పూట భోజనాన్ని సమకూర్చ గలదు అని వాఖ్యానించారు. రుగ్వేదం ఆవును అఘన్యా అని.. గోవు ఎవరికీ సాటి లేనిదని యజుర్వేదం.. ఆవు సంపదలకు పుట్టినిల్లని అధర్వణ వేదం వర్ణించాయి. అమృతం సేవిస్తున్నప్పుడు బ్రహ్మ నోటి నుంచి కారుతున్న నురుగ ద్వారా ఆవులు జన్మించాయని, ఆవుల పాలతో సముద్రం ఉద్భవించింది. సముద్ర మధనం జరిగినప్పుడు కామధేనువు అవత రించింది.బ్రహ్మపురాణంలో వ్యాస భగవానుడు సమస్త గోవులు విష్ణు స్వరూపం, అన్ని అవ యాలలో భగవానుడైన కేశవుడు విరాజమానుడై ఉన్నాడు. ఆవు ముఖంలో నాలుగు వేదాలు నిక్షిప్తమై ఉన్నాయని పద్మ పురాణం చెప్పింది. సమస్త వేదాలు ఆనందంతో గోవులను స్తుతిస్తాయి.

ఆవు పాలను తాగిన శ్రీకృష్ణుడు జ్ఞానాన్ని పెంచుకుని లోకాలను ఉద్ధరించడానికి గీతా జ్ఞానాన్ని ప్రబోధించాడు.

శ్రీకృష్ణుడు ప్రత్యక్షం కావాలంటే ఆయనకు ఇష్టమైన గోవులను పూజిస్తే చాలు. కృష్ణ భగవానునికి మరోపేరు గోపాలుడు అంటారు.గోప బాలురతో కూడిన గోవర్ధన పర్వతాన్ని ఎత్తి ఇంద్రుని ప్రకోపం నుంచి గోవులను, సమాజాన్ని రక్షించాడు.

బోళా శంకరుని వాహనం నంది. రుషభ దేవుని చిహ్నం ఎద్దు. శివ మందిరాలలో నంది ప్రతిష్ఠితమై ఉంటుంది. గోస్వామి తులసీదాసు ధర్మార్థ కామ మోక్షాల ఫలాలు ఆవుయొక్క నాలుగు పాదుగు స్థానాలలో నిక్షిప్తమై ఉన్నాయని అభివర్ణించారు. సంత్‌నామ దేవుడు ఢిల్లీ పాదుషా కోరిక మేరకు మృతిచెందిన గోవును బతికించి అందరిని అబ్బురపరిచారు. సిక్కుల పదవ గురువు గోవిందసింహుడు చండీదివార్‌లో గోరక్షణ కోసం దుర్గాభవాని నుంచి దీవెనలు పొందారు. హిందువులు గోపూజ జరిపితే పారశీకులు అంబోతును ఆరాధిస్తారు.

అక్కడి ప్రాచీన నాణేలపై, పిరమిడ్లపై ఎద్దుల చిత్రాలను చిత్రించేవారు. జైనుల ఆగమాలలో గోవు స్వర్గంలో ఉండదగినదని, దానిని సంహరించతగదని జైనులు పేర్కొన్నారు. భగవాన్ మహావీరుడు గోవులను కాపాడకుండా మానవులను రక్షించడంలో అర్థం లేదన్నారు.

ఆవు వెన్నెముకలో సూర్యకేతు నాడి ఉంటుంది. ఈ నాడి సూర్యుని ప్రకాశంతో మరింత ఇనుమడిస్తుంది. ఈ నాడి చేతన పొందిన క్షణంలో పచ్చని ద్రవాన్ని వదిలిస్తుంది.

అందుకే ఆవు పాలు పచ్చగా ఉంటాయి. విషాన్ని హరించే శక్తి ఆ పాలకు ఉంటుంది. ఆవు నెయ్యి, బియ్యం రెండు కలిపి వేడి చేస్తే శక్తివంతమైన గ్యాస్‌లు, ఇథలిన్ ఆక్సైడ్, ప్రొపలీన్ ఆక్సైడ్ ఉత్పన్న మవుతాయి. ఈ ఆక్సైడ్‌లు జీవన రక్షణగా ఉపయోగపడతాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# విశ్వశాంతికి నగర సంకీర్తన



నగర సంకీర్తనలో పాల్గొని హరే కృష్ణ మహా మంత్రాన్ని గానం చేస్తున్న వివిధ దేశాల ఇస్కాన్ భక్తులు.

విశాఖపట్నం : సాగర్‌నగర్ ఇస్కాన్ విశాఖ నగర శాఖ భక్తుల సారథ్యంలో విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ అత్యంత వైభవంగా విశాఖ నగర పురవీధుల్లో హరేకృష్ణ మహామంత్ర సంకీర్తనతో నగర సంకీర్తన నిర్వహించడం జరిగింది. ఈ నగర సంకీర్తనలో ఇస్కాన్ హరేకృష్ణ మహామంత్ర దీక్షను స్వీకరించిన యుఎస్ఎ, రష్యా, ఫ్రాన్స్, యూరోప్, ఆఫ్రికా తదితర దేశాలకు చెందిన బ్రహ్మచారులు హరేకృష్ణ మహామంత్రాన్ని ముక్తకంఠంతో గానం చేస్తూ విశాఖ నగర పురవీధుల్లో నృత్యం చేస్తూ హరేకృష్ణ మహా మంత్ర వైభవాన్ని చాటి చెప్పారు.

ఈ నగర సంకీర్తన జగదాంబ జంక్షన్, తుమ్మిడి బ్రదర్స్ షాపింగ్ మాల్ వద్ద ప్రారంభమై డాబాగార్డెన్స్ మీదుగా పాత జైలు రోడ్డు ప్రభుత్వ మహిళా కళాశాల వద్ద ముగిసింది. నగరానికి చెందిన ఇస్కాన్ భక్తులు పలువురు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీహరే కృష్ణ మహా మంత్రాన్ని గానం చేస్తూ నగర సంకీర్తనలో పాల్గొన్నారు. హరేకృష్ణ మహామంత్ర సంకీర్తనతో పరిసర ప్రాంతం మారుమోగింది. వేడుకగా నిర్వహించిన నగర సంకీర్తన కార్య క్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఇస్కాన్ పిఆర్ఓ ఎం.వి.రాజశేఖర్, స్వరూప్ ప్రభు, జ్యోతి, గౌరుప్రభు, ఇస్కాన్ జీవితకాల సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్లైములు అభ్యంతరాల పరిష్కారం వేగవంతం

### ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి.సిసోడియా




విజయనగరం : ఓటరు జాబితా తయారీలో ఉన్న అభ్యంతరాలను, క్లైముల పరిష్కారం వేగవంతం చేయాలని ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి. సిసోడియా స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15లోగా ఓటరు డేటా నమోదు పూర్తి చేయాలని చెప్పారు. 22న ఓటర్ల జాబితా ప్రింటింగ్ పూర్తి చేసి, 24న తుది జాబితా ప్రకటన చేయాలని స్పష్టం చేశారు. డూప్లికేట్స్ తొలగించడానికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించామని పరిశీలన చేసి డూప్లికేట్ ఓటర్లను తొలగించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ ఇంకా 102 దరఖాస్తులను నమోదు చేయవలసి ఉందన్నారు. 2888 డూప్లికేట్ ఓటర్లు ఉన్నారని, 598ని గుర్తించడం జరిగిందన్నారు. వి.వి.ప్యాడ్స్ పొందుపర్చడానికి గోడౌన్ నిర్మాణానికి రూ. క ఓటి 40 లక్షలను ఎలక్షన్ కమిషన్ మంజూరు చేసిందని వివరించారు. రహదారులు భవనాల శాఖ ద్వారా నిర్మాణం చేపడుతున్నామని టెండరు ప్రక్రియ జరుగుతోందన్నారు. బిఎల్ఓలకు గౌరవ వేతనం చెల్లించడానికి రూ.84 లక్షల నిధులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ బి లఠ్కర్, జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్.రాజ్‌కుమార్, ఆర్‌డిఓలు జె.వి.మురళి, బి.సుదర్శన్‌దొర, ఉప కలెక్టర్లు కె.శ్రీలత, అనిత, ఎం.గణపతిరావు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పాత జీవో ప్రకారమే జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్స్

- గృహ నిర్మాణాలకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- బడ్జెట్‌లో నిధులు కేటాయింపు
- మృతి చెందిన జర్నలిస్టులకు ఇక రూ.3వేలు పింఛన్
- మంత్రి కాలువ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర కార్యదర్శి గంట్ల


గంట్ల శ్రీనుబాబు

విశాఖపట్నం: రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు పాతజీవో (నిబంధనలు) ప్రకారమే 2018 సంవత్సరానికి సంబంధించి అక్రిడేషన్‌లు మంజూరు చేయనున్నారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కాలువ శ్రీనివాసులు ఆయా జర్నలిస్టుల సంఘాలతో సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని ఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తెలిపారు. కొత్త నిబంధనలను తాత్కాలికంగా ఈ ఏడాదికి పక్కన పెట్టినట్లు వివరించారు. కొత్త అక్రిడేషన్‌లు మార్చి నెలలో మంజూరు చేస్తామని తెలిపారు. దీంతోపాటు జర్నలిస్టుల గృహ నిర్మాణాలకు (త్రీ బెడ్‌రూం) రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి సంఘాలకు తెలియజేశారన్నారు. ఇప్పటివరకు మృతి చెందిన జర్నలిస్టులకు రూ.1000 పింఛను చెల్లిస్తుండగా ఇక మీదట రూ.3వేలు చెల్లించేందుకు మంత్రి అంగీకరించారన్నారు. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చెల్లించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కాలువ శ్రీనివాసులతో పాటు జిల్లా మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, ఇతర ప్రజా ప్రతినిధులకు శ్రీనుబాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తూ విశాఖ నగర కమిటీ అధ్యక్షులు పి.నారాయణ్, అనూరాధలు, ఇతర కార్యవర్గ సభ్యులు హర్షం ప్రకటించారు.

# అక్రిడేషన్ జర్నలిస్టులకు ఇళ్లను మంజూరు చేయాలని ర్యాలీ



నర్సీపట్నంలో ర్యాలీ చేస్తున్న జర్నలిస్టులు

నర్సీపట్నం : అక్రిడేషన్ జర్నలిస్టులందరికి త్రిబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ప్రభుత్వం అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇళ్లు మంజూరు చేయాలన్నారు. అలాగే ఈ బడ్జెట్‌లో జర్నలిస్ట్ సంక్షేమానికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కోటవురట్ల, మాకవరపాలెం మండలంలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్లు మంజూరు చేయాలని ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు, పి.రాము, యుజెయు నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె.రామకృష్ణ, నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్.రాజు, సెక్రటరీ ఏడిబాబు, ఎలక్ట్రానికల్ మీడియా నర్సీపట్నం అధ్యక్షులు ఎల్.శివకుమార్, సిహెచ్.కిశోర్‌కుమార్, ప్రెస్‌క్లబ్ పరిధిలోని పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఘనంగా వర్రి పరిదేశినాయుడు జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న పరిదేశినాయుడు

పరవాడ:పరవాడమండలము తాణాం గ్రామంలో వర్రి పరిదేశినాయుడు జన్మదినవేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికిపెందుర్తీనియోజకవర్గఇనచార్జబండారుఅప్పలనాయ ఏడు,జిల్లాప్రాదేశికసభ్యులుపైలజగన్నాదరావు,ఎఫ్ సిఐమెంబర్ పైలసన్యాశిరాజు,పైలమదుముఖ్య అతిదిలుగా హాజరైన్నారు. నాయకులు, అబిమానులు మద్యపరిదేశినాయుడుకేక్ కట్ చేసిపెంచి పెట్టారు.ఈ కార్యక్రమంలోటిఎన్ టియుసి మండల అద్యక్షులు రొంగలి గోపాలకృష్ణ, డిఎమ్ ఎల్ నాయుడు, వర్రి అప్పారావు, మేడిశెట్టి బాలాజీనాయుడు, మరియు అధిక సంఖ్యలో అబిమానులు టిడిపికార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం : స్వచ్ఛంధ సంస్థల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న స్వయం ఉపాధి పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు పిలుపునిచ్చారు. మంగళవారం అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజనా పథకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన గ్రామీణ యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి వారికి టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వా లన్నారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సంస్థను అభినందించారు. కేవలం టైలరింగ్ శిక్షణే కాకుండా వారి మూర్తిమత్వ(పర్శనాలిటీ) అభివృద్ధికి కూడా శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ట్రస్టు నిర్వహ కులు శ్రీసుమ మాట్లాడుతూ ఏడో తరగతి ఉత్తీర్ణత చెంది 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిలకు ప్యాషన్ డిజైనింగ్, టైలరింగ్‌లో మూడు నెలలు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఉచిత శిక్షణతో పాటు ఉచిత భజన వసతి సౌకర్యాలు ఉంటాయన్నారు. శిక్షణ పొందిన వారికి ఉద్యోగం కూడా కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు 240 మంది శిక్షణ పొందారని, 60 మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని యువకులకు మాత్రమే శిక్షణ ఇస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీటప్నం ఎంపిపి సుకల రమ ణమ్మ, నాతవరం జెడ్పిటిసి సత్యనారాయణ, ఎంపిపి సన్యాసిదేముడు, కె.నూకరాజు, చినరమణ, ప్రాజెక్టు ఇన్‌చార్జ్ పికె.రాయుడు పాల్గొన్నారు.



50వా వర్డు ఉప్పర కాలనీ లో మంగళవారం అగ్నిబాధితులకు శ్రీ సత్య సాయి సేవ సమితి మరియు ఓ ఒప్టెక్ వారి సంయుక్త పరివేక్షణలో బాధిత కుటుంబాలకు వంట సామాగ్రి , వస్త్రాలు ఒక్కొక్కటి 1000/- రూపాయులు విలువ చేసే సామగ్రిని పెదగంట్యాడ ఎమ్మార్వో పార్వతీశం విశాఖ అర్బన్ జిల్లా కార్యదర్సి దొడ్డి రమణ ఆధ్వర్యంలో పంపిణి చేశారు.

# సిరియాలో వైమానిక దాడులను ఖండిస్తూ ముస్లిం నాయకులు నిరసన





విజయనగరం : సిరియాలో నివసిస్తున్న అమాయక ప్రజలు, పసిపిల్లలపై అగ్రరాజ్యాల సహకారంతో సిరియా ప్రభుత్వం చేస్తున్న వైమానిక దాడులను ఖండిస్తూ ముస్లీం ఆల్ జమాత్ కమ్యూనిటీ సభ్యులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం కలెక్టర్ వివేక్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఐక్యరాజ్య సమితి, ఆమెస్టీ ఇంటర్ నేషన్ సిరియాలో శాంతిని నెలకొల్పాలని కోరారు. అంతర్జాతీయ న్యాయ సంస్థ శాంతి కోసం చర్యలు తీసుకోవాలని, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వెంటనే వైద్య చర్యలు చేపట్టాలని కోరారు. సిరియాలోని భారతీయ ముస్లింలకు భారత విదేశాంగశాఖ రక్షణ చర్యలను వెంటనే చేపట్టాలని కోరారు.

### గురుకుల పాఠశాల టెన్త్ విద్యార్థి అదృశ్యం

కొయ్యూరు : మండలంలోని రాజేంద్రపాలెంగ్రామానికి చెందిన దిబ్బాలోవ ప్రసాద్ కనిపించడం లేదని విద్యార్థి పెద్దమ్మ మేరీ గొలుగొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గొలుగొండ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న లోవ ప్రసాద్ సంక్రాంతి సెలవుల అనంతరం పాఠశాలకు వెళ్తానని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అప్పట్నుంచి బాలుడి జాడ లేదు. పెద్దమ్మ మేరీ బంధువులు, స్నేహితుల ఇళ్లతో పాటు తనకు తెలిసిన ప్రాంతాల్లో గాలించినా ప్రసాద్ జాడ కానరాలేదు. దీంతో గొలుగొండ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

### కస్తూర్బా పాఠశాల ఆకస్మిక సందర్శన

నాతవరం : మర్రిపాలెంలోని కస్తూర్బా పాఠశాలను ఎంఇఒ టి.అమృతకుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పది తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మండలంలో 1100 మందికి పైగా పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసి వారిచే
ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

# ఈనెల 24న ఓటర్ల తుది జాబితా ప్రచురణకు సిద్ధం కావాలి

### 15వతేదీలోగా డేటా నమోదు పూర్తికావాలి
### ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి.సిసోడియా




విశాఖపట్నం: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా తప్పులను సవరించి, నూతన ఓటర్ల నమోదు, డూప్లికేషన్ల తొలగింపు తదితర కార్యక్రమాలను పూర్తి చేసి ఈనెల 15లోగా డేటా ఎంట్రీ పూర్తి చేసి 24న తుది ప్రచురణకు జిల్లా కలెక్టర్లు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి.సిసోడియా తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో సిఇఓ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు ఖర్చుల వివరాలను ఇప్పటికీ కొన్ని జిల్లాల నుండి పంపలేదని, వెంటనే ఆ వివరాలు పంపాలని అన్నారు. సిఇఓ జిల్లా కలెక్టర్ల వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ నుండి సూచనలను జారీ చేస్తున్నామని, వాటికి కలెక్టర్లు స్పందించాలని అన్నారు. ఈ గ్రూపు నందు సంయుక్త కలెక్టర్లను, డిఆర్ఓలను కూడా చేర్చామన్నారు. నిర్మాణంలోనున్న ఈవీఎం గొడౌన్లను సత్వరమే పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. మార్చి నెలాఖరుతో నిధులు మురిగిపోతాయి కావున నిధులను సత్వరమే ఖర్చు చేసి, చెల్లింపులు చేయాలని సూచించారు.

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 15వతేదీలోగా ఖచ్చితమైన ఓటర్ల జాబితాను తయారుచేస్తామని తెలిపారు. ఫిబ్రవరి 14 నుండి మార్చి 5వరకు జరిగిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో డోర్ టు డోర్ వెరిఫికేషన్ 86శాతం చేయడం జరిగిందన్నారు.

అనంతరం కలెక్టరు ఈఆర్ఓలతో నియోజకవర్గం వారీగా సమీక్షిస్తూ డేటా ఎంట్రీలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జి.సృజన, డిఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్నికల రిటర్నింగు అధికారులు, సహాయ రిటర్నింగు అధికారులు హాజరైనారు.

**In the Honourable Court of the Senior Civil Judge At Visakhapatnam.**
**SOP No.21/2017**
**PUBLICATION DETAILS**

As per the directions of this honourable court of SENIOR CIVIL JUDGE COURT OF VISAKHAPATNAM in SOP No.21/2017 filed by:

1. **Smt. Rayappa Anthoneyammal W/o Arokya Samy (Late)**
2. **Sri. Rayappan Selvaraj, S/o. Arokay Samy (Late)**
3. **Smt.Arokya Mary Krishnana, W/o.Selvan Krishnana, D/o Arokya Samy (Late),**
4. **Sri.Rayappan Vela Evrard, S/o.Arokya Samy (Late)**

are petitioners in the above suit and nil respondents have prayed for the relief of succession certificate as per below mentioned details and the matter stands posted for 18.04.2018;

**SCHEDULE**

The below mentioned shares are in the name of the deceased Sri. Arokya Saammy alias Christie H.A, S/o.Late. Rayappan Ambu has purchased 480 shares of ''CORAMONDEL INTERNATIONAL Ltd.'', Visakhapatnam vide share certificate No.17361.

All the public are hereby requested to send any objections on above within seven days of this publication.

**Kodi Srinivasa Rao**
**B.K.Joseph**
**Advocates**
**+919948292388**
**+919030394606**

# నేడే లూర్దుమాత యాత్ర ఉత్సవం



యానాం : దశాబ్దాల చరిత్ర కలిగిన కేథలిక్ చర్చి ఆవరణలో లూర్దు మాత యాత్ర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం సమీపంలో రోడ్డు మార్గం అంతా విద్యుత్ అలంకరణలు గావించారు. ప్రతీ ఏటా లూర్దు మాత యాత్రమహోత్సవానికి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో మతాలకతీతంగా జరగనున్న ఈ ఉత్సవానికి తరలిరానున్నారు. ఈ సందర్భంగా లూర్దు మాతను యానాం పురవీధులలో కొవ్వొత్తుల కాంతుల మధ్య ఉరేగించనున్నారు. అనంతరం లూర్దు మాత వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఉపవాస ప్రార్దనలు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమానికి పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే లూర్దుమాత ఆలయం వద్ద భక్తులు ఉపవాస ప్రార్దనలు నిర్వహిస్తున్నారు. వచ్చే అతిధులకు, భక్తులకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ యాత్ర మహోత్సవంలో ఎటువంటి అసంఘటలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందుజాగ్రత్త చర్యగా గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ యాత్ర మహోత్సవంతో కేథలిక్ చర్చి సమీపంలో ఎటువంటి వాహనాలు తిరగకుండా పోలీసులు రక్షణ చర్యలు చేపట్టారు.

## విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తాయి

**ప్రముఖ సినీ గేయ రచయిత అదృష్ణ దీపక్**

రావులపాలెం : స్థానిక సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో మంగళవారం విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు పర్యవేక్షణలో జరిగిన ప్రముఖ సినీ గేయ రచయిత అదృష్ణ దీపక్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ విజ్ఞాన వేదికలో విద్యార్థినీ విద్యార్థులు రూపొందించిన సూక్ష్మ సాగు నీటి సరఫరా, సౌర విద్యుత్, అగ్ని పర్వతం, జెసిబి, పాఠశాల నమూనా, గాలి మర, హృదయం ఊపిరితుత్తుల నమూనాలు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, ట్రాఫిక్ సిగ్నల్స్, రామానుజన్ ఐడెంటిటీ ఆల్ జీబ్రా మోడల్స్, త్రిడి మోడల్స్, మెడిసిన్ ప్లాంట్, పర్యావరణం, వివిధ దేశాల స్టాంపులు, రైల్వే గేట్, వీల్స్ ఆఫ్ ప్రాపబులిటీ, గ్రాఫ్ మోడల్స్ వంటి ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ ముల్లారావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించేందుకు ఈ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఇటువంటి విజ్ఞాన ప్రదర్శనలు పాఠశాలలో ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. సినీ గేయ రచయిత అదృష్ణ దీపక్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తాయని, విద్యార్థులు స్వంతంగా ఆలోచించి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు ఇటువంటి విజ్ఞాన ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ఈ ప్రదర్శనను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలనుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సందర్శించి విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఏఓ కె. ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపాల్స్ ఆశీర్వాదం, వర్షా మేడమ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులు పరిరక్షించండి

## ఎపియుడబ్ల్యుజె ధర్నా



కాకినాడ : చట్టప్రకారం జర్నలిస్టులకివ్వాల్సిన గుర్తింపు కార్డుల్ని ప్రభుత్వం సకాలంలో జారీ చేయాలంటూ ఎపియుడబ్ల్యుజె డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. కాకినాడలో యూనియన్ తరపున దాడుల నిరోధక కమిటీ సభ్యులు ఎన్‌కె దుర్రాని ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిగింది. జర్నలిస్టుల హక్కుల్ని ప్రభుత్వం పరిరక్షించాలంటూ ఇందులో పాల్గొన్న పాత్రికేయులు డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హామీనిచ్చిన మేరకు వెంటనే రెండుపడగ్గదుల ఇళ్ళ నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఓ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రూ. 50కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధిని నెలకొల్పాలని కోరారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జునను కలసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు స్వాతిప్రసాద్, యూనియన్ నాయకులు డిహెచ్‌వి సాంబశివరావు, చిక్కం పళ్లంరాజు, గోనా సురేష్‌కుమార్, ఎస్‌కె రెడ్డి, ముగడా రామదాస్, అడబాల శ్రీనివాస్, యనమదల రాజేష్, చిష్టి, గునిపే శోభన్‌బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఆద్వర్యంలో జాతా కార్యక్రమం

సింహాచలం : ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక అధ్వర్యంలో ఇచ్ఛాపురం నుండి పాయకరావు పేట వరకు మార్చి 1 నుండి 7 వరకు ఉత్తరాంధ్ర అభివృద్ధి జాతా అనేకార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా నేడు సింహాచలం మెయిన్ రోడ్ లో గల ఆటో స్టాండు వద్ద జాతా కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఏ అజయశర్మ మాట్లడుతూ రాష్ట్ర, కేంద్రప్రభుత్వము లు ఆంధ్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని కేంద్రం కల్లబొల్లి మాటలతో కొంటి సాకులతో రాష్ట్రానికి ఇవ్వ వలసిన ప్రత్యేకహోదా పక్కనపెట్టేశాయని అలాగె విభజన చట్టం అమలుకూడా చేయట్లేదని ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజి కుడా కార్యరూపం దాల్చలేదని విశాఖకు రావాల్సిన రైల్వే జోన్ స్వయంగా ప్రదాన మంత్రి ఇచ్చిన హామీకూడా నెరవేల్చలేదని మనకు రావలసిన విద్యా సంస్థల నిధులుకూడా రాలేదని కనుక మనకి రావలసిన అన్నిటిని సాధించు కోవటానికి ప్రజలంతా సమైక్యంగా పోరాడాలని స్వార్ధ రాజకీయనాయకుల నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ట్రేసర్ గణేశ సి ఐ టి యూ గోపాలపట్నంజోన్ పి .అప్పలనాయుడు ,ముద్దాడ వర్రపసాద్ ,పి .సత్యనారాయణ ,ఎస్ సత్యనారాయణ ,ఐద్వా నాయకురాలు పి .సురేకాంతం మొదలగు వారు పాల్గొన్నారు

# ఉత్తమ నాయకత్వానికి జాతీయ సేవా పథకం దోహదం

గాజువాక: ఉత్తమ నాయకత్వానికి జాతీయ సేవా పథకం దోహద పడుతుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటీ విశాఖపట్నం క్యాంపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాయకత్వ శిక్షణా శిభిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశానికి నాయకులు విధ్యాసంస్థల నుంచి, ప్రజా ఉద్యమాల నుంచి వస్తారని అందుకు తగిన వేదిక జాతీయ సేవా పథకమని అన్నారు. నాయకత్వ లక్షణాల గురించి, నాయకత్వ రకాల గురించి విపులంగా ఆమె వివరించారు. ఆనంతరం ఆమె నాయకత్వంలో బి.టెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, స్థానిక జాతీయ సేవా పథక కార్యకర్తలు సుజాత నగర్ గోపాల్‌కృష్ణ కాలనీలో, సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో పాల్గొని మొక్కలను నాటారు. సబ్బవరానికి చెందిన వందమంది జాతీయ సేవా పథక కార్యకర్తలతో ఇండియన్ మారిటైం యూనివర్శిటీ విధ్యార్దులు యువత పాత్రపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన సబ్బవరం వలంటీర్లకు, ఐ.యం.యు విద్యార్దులకు బహుమతులను అందజేసారు. ఐ.యం.యు విద్యార్దుల ప్రతిభను స్థానికులు కొనియాడారు. కాలనీ మహిళా మండలి సభ్యులు ఈ సంధర్భంగా జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రా అధికారి భాగ్యలక్షిని మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు సత్యప్రసాద్, షర్మిల, పీర్ లీడర్ హైమ, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



అచ్యుతాపురం: మండల కేంద్రమైన అచ్యుతాపురం నుండి గాజువాక వెళ్లే రహదారిలో మడుతూరు కూడలి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే స్థానికుల కథనం ప్రకారం గాజువాక నుండి అచ్యుతాపురం వైపుగా వస్తున్న బొలెరో వ్యాన్‌ని బైక్‌పై వస్తున్న రుత్తల రాము (26) అనే యువకుడు వ్యాన్ వెనుకబాగాన్ని బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు మండలంలోని బోగాపురం గ్రామానికి చెందిన వాడని ఎస్ఐ డి.దీనబందు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం అనకాపల్లి ఎన్‌టిఆర్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసు దర్యాప్తుచేస్తున్నామన్నారు.

## జొన్నాడలో మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు ఆటల పోటీలు

ఆలమూరు :- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధి జొన్నాడ హైస్కూల్‌లో క్రీడా మైదానంలో మంగళవారం ఎంపిడిఓ నాతి బుజ్జి ఆధ్వర్యంలో మండల పరిధి మహిళా ప్రజా ప్రతినిధులకు, ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఎ.ఎమ్.సి ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు) ప్రారంభించిన ఈ పోటీలలో పలు క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలలోని విజేతలకు ఈ నెల 8వ తేదీన జరుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వబడునని ఎంపిడిఓ నాతి బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తపల్లి వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి దండంగి మమత, ఐసిడిఎస్ పి.ఓ. బి.విజయశ్రీ, జొన్నాడ సర్పంచ్ చాపల రూతియ్య, ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు కొత్తూరి వీరన్ననాయుడు, పలు మహిళా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు సాగినపుడే సాధికారత ఏర్పడుతుంది

ఆలమూరు :- స్త్రీలు అన్ని రంగాలలో అవకాశాలు అందిపుచ్చుకుని ముందుకు సాగినపుడే స్త్రీ సాధికారత ఏర్పడుతుందని చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధికారి ఎమ్. సుమలత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలమూరు శ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ సుమలత మాట్లాడుతూ విధి నిర్వహణలో స్త్రీ నూటికి నూరుశాతం సమర్ధవంతంగా పనిచేసేది ఒక మహిళ మాత్రమే అని ఆమె అన్నారు. ఆడ, మగ తేడా లేకుండా యిద్దరికీ ఆరోగ్యం, విద్య విషయాలలో సమానంగా చూడాలని, ముఖ్యంగా ఆడపిల్లల విద్యను ప్రోత్సాహించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఆకుల రామకృష్ణ, హెచ్.వి. బి.ప్రభావతి, హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఎమ్.వి.కుమార్, అంగన్‌వాడీలు, ఎ.ఎన్.ఎమ్.లు, ఆశ వర్కర్లు, డ్వాక్రా యానిమేటర్లు, మహిళా సంఘ సభ్యులు, శ్రమ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## జివియంసి 49వ వార్డులో

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సింధియా: జీవీయంసీ 49వ వార్డు క్రాంతినగర్‌లో అభివృద్ధి పనులకు వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జిసోమేశ్ శంకుస్థాపన చేసారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి సోమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సుమారు రూ. 20లక్షల ప్రభుత్వ నిధులతో క్రీడా మైదానానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిం చామని తెలిపారు. పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.గణబాబు చొరవతో వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని అన్నారు. స్థానిక ప్రజల అవసరాల నిమిత్తం అభివృద్ధి పనులకు ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. త్వరతగతిన క్రీడా మైదా నం నిర్మాణం పూర్తి చేసి క్రీడాకారు లకు అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు గుత్తేదారునికి అధికారులు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు నీలాపు జోజిబాబు, లారా, నాయ కులు తోట రత్నం, నిమ్మదాల శ్రీను, కుర్రు మంగ, కామ రాజు, చింతలపూడి శివకుమార్, శ్యామ్, గ్రామ సంఘం నాయకులు జగ్గు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలుగకుండా చూడాలి

**- సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ**



ఆలమూరు :- చింతలూరు నూకాంబికా జాతర మహోత్సవాలులో భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలుగకుండా చూడాలని రాజమండ్రి సబ్ కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అన్నారు. మండల పరిధి చింతలూరులో ఈ నెల 16వ తేదీ నుండి జరుగు నూకాంబికా అమ్మవారి జాతర, తీర్ధ మహోత్సవాలు ఏర్పాటుపై మంగళవారం ఆలయ ప్రాంగణంలో తహశీల్దార్ కె.పద్మావతి ఆధ్వర్యంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ ముఖ్యంగా పారిశుద్యం, త్రాగునీరు, విద్యుత్, బందోబస్తు, ఆరోగ్యం తదితర సౌకర్యాలు ఏర్పాట్లుపై ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేసి ఆదేశాలు జారీచేసారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లును పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), ట్రస్ట్ ఛైర్మన్ వైట్ల శేషు, రామచంద్రపురం డి.ఎస్.పి. జె.డి. సంతోష్, రాజమండ్రి డి.ఎల్.పి.ఓ. రామచంద్రరావు, ఈఓపిఆర్‌డి పి. బొజ్జిరాజు, మండపేట సిఐ కె.లక్ష్మణరెడ్డి, ఎస్.ఐ. పి.దొరరాజు, ఎక్సైజ్ సిఐ డి.సుధ, మండల ఇంజనీరింగ్ అధికారి బి. రంగనాయకులు, ఎలక్ట్రికల్ ఏఈ జి.వి.ఆచారి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఏఈ ఎమ్.పోసమ్మ, డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, రామచంద్రపురం దేవాదాయశాఖ ఇనస్పెక్టర్ వర్ధనీడి వెంకటేశ్వరరావు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి భాస్కర్, ఆర్.ఐ. ఎమ్.జానకి రాఘవ, కార్యదర్శి బి.సత్తిబాబు, విఆర్వో టి.అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరిచాలని వినతి

రావికమతం : కొత్తకోట పంచాయతీలోని రాయిపాడు, అన్‌థంతి కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని సిపిఐ(ఎం) పార్టీ, గిరిజన సంఘం గిరిజన సంఘం ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. రున్‌థంతి కాలనీలో, 6, 7 వార్డు పరిధిలో 3వేల మంది ప్రజలు ఉన్నారని, వీరికి రోజుకు 10వేల లీటర్ల సామర్ధ్యం గల నీరు ఉన్నప్పటికీ కొంత మందికి వస్తున్నాయి మరి కొన్ని కొళాయిల నీరు రావడం లేదని వెంటనే పూర్తి స్థాయి నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా రాయిపాడు, పెద్దగోరు 25 మంది పిటిజి గిరిజనులు కుటుంబాలు ఉన్నాయని, వీరికి మూడు కిలో మీటర్ల దూరం గెడ్డ నీరు తెచ్చుకుంటున్నారని, దీని వల్ల అనేక రోగాల బారిన పడుతున్నారని, వీరికి మంచినీటి సదుపాయం కల్పించాలని నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# పి.జి.కాలేజీలో 8న ఆపెట్-18

విజయనగరం: మహారాజా పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కళాశాల (ఫూల్‌బాగ్‌లో) ఈ నెల 8వ తేదీన ఆసెట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని కళాశాల కళాశాల సంచాలకులుఆచార్య ఏ. భాస్కరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఉత్తరాంధ్ర జిల్లాలైన విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం చెందిన 18 కేంద్రాల్లో ఈ పరీక్షల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 9.గంటలనుంచి 10 గంటల వరకు మేథ్స్, హ్యూమానిటీస్, సోషల్‌సైన్స్, , 11 నుంచి 12.30 గంటల వరకు ఫిజిక్స్, లైఫ్‌సైన్స్, 2 గంటలనుంచి 3.30 గంటల వరకు కెమిస్ట్రీ, ఇంగ్లీష్ సబ్జెక్టుల పరీక్షలు ఉంటాయని తెలిపారు.

ఇతర వివరాలకు 94401 19739, లేదా, 96665 73132 నెంబర్లకు సంప్రదిచ్చవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రత్యేక హోదా కోసం వైకాపా ర్యాలీ

భీమునిపట్నం : తగరపువలస ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కోసం భీమిలి పట్టణ వైకాపా యువజన విభాగం ఆధ్వర్యంలో తగరపువలస లో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా పట్టణ వైకాపా అధ్యక్షులు అక్కరమాని వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్రవిభజన సమయంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వే జోన్, ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ తదితర అంశాలను ఇస్తామన్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నదని తెలిపారు. ఈ అంశాలపై తమ పార్టీ నాయకులు దిల్లీలో జంతర్ మంత్ర్ వద్ద చేస్తున్న మహా ధర్నా కు మద్దతు గా ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. యువజన విభాగం అధ్యక్షులు బింగి హరికిరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి చాలా తీవ్రంగా పోరాటం చేస్తున్నారని,. ఇంకా ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జీరు వెంకటరెడ్డి, యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులు మానవహారం

రావికమతం : రోడ్డు రవాణా రంగం రక్షణకై ఆటో కార్మికులు ఐక్యంగా పోరాడాలని కోరుతూ సిఐటియు, ఏఐటియుసి సంయుక్తంగా దేశవ్యాప్త పిలుపులో భాగంగా కొత్తకోట కేంద్రంలో మానవహారం నిర్వహించారు. నూతన రోడ్డు రవాణా బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. పెట్రోల్, డీజిల్, జిఎస్టీ పరిధిలోకి తెచ్చి సహకరించాలన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ పెన్షన్‌లో సమగ్ర చట్టం తేవాలన్నారు. మండల కేంద్రాల్లో పార్కింగ్ స్థలాలు, 2005 ముందు రిజిస్ట్రేషన్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోవిందరావు, ఆటో యూనియన్ నాయకులు అధ్యక్షులు బి.బుల్లిబాబు, కార్యదర్శి టి.శేఖర్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పి.అర్జున్ పాల్గొన్నారు.

# జీవితంలో అతి పెద్ద ప్రామిస్ చేయాల్సి వచ్చింది



చిన్నప్పుడు మా అమ్మ నాకు ఓ మాట చెప్పింది. ఒకసారి ప్రామిస్ చేసి ఆ మాట తప్పితే యు ఆర్ నాట్ కాల్డ్ ఎ మ్యాన్ అని. ఎప్పటికీ ఆ మాట తప్పలేదు, మర్చిపోలేదు. నా జీవితంలోనే అతి పెద్ద ప్రామిస్ చేయాల్సిన రోజు ఒకటి వచ్చింది. పెద్దదే కాదు కష్టమైంది కూడా.. భరత్ అనే నేను.. అని ప్రమాణం చేస్తున్నారు మహేశ్‌బాబు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం భరత్ అనే నేను. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. కైరా అడ్వాణీ కథానాయిక. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సినిమాను నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ బాణీలు అందిస్తున్నారు.

భరత్ విజన్ అంటూ ఈ సినిమా టీజర్‌ను చిత్ర బృందం మంగళవారం సాయంత్రం విడుదల చేసింది. ఇందులో మహేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తూ కనిపించారు. ఆయన గెటప్ మాత్రం ఓ రాజకీయ నాయకుడిలా లేకుండా చాలా స్టైలిష్‌గా ఉంది. కానీ.. ఎంత కష్టమైనా ఆ మాట కూడా తప్పలేదు. బికాజ్ ఐ యామ్ ఎ మ్యాన్ (ఎందుకంటే నేను మనిషిని). విఆర్ లివింగ్ ఇన్ ఎ సొసైటీ (మనం సమాజంలో నివసిస్తున్నాం). ప్రతి ఒక్కళ్లకి భయం, బాధ్యత ఉండాలి.. ప్రామిస్ అంటూ మహేశ్ చెప్పే డైలాగ్ మొత్తం టీజర్‌కు హైలైట్‌గా నిలిచింది. ఈ ప్రచార చిత్రం సినిమాపై అంచనాలను బాగా పెంచేసింది. ఈ చిత్రంలో మహేశ్ పూర్తి పేరు భరత్ రామ్. ఏప్రిల్ 20న భరత్ అనే నేను ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# మూడు నెలల్లో దీపిక వివాహం? డేట్ ఫిక్స్ చేశారట!



ముంబయి: బాలీవుడ్ నటి దీపిక పదుకొణె పెళ్లి పీటలు ఎక్కబోతున్నారా? అవుననే అంటున్నాయి బాలీవుడ్ వర్గాలు. ఇక వరుడి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎందుకంటే రణ్‌వీర్ సింగ్-దీపిక పదుకొణె ఎంతో కాలంగా ప్రేమించుకుంటున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని నేరుగా వెల్లడించకపోయినా నేను రణ్‌వీర్‌తో ఉంటే ఇంకెవ్వరూ అక్కర్లేదనిపిస్తుంది అని చెప్పారు.

అయితే వీరిద్దరికీ వివాహం జరిపించాలని ఇరు కుటుంబాలు నిర్ణయించినట్లు బీటౌన్ టాక్. రణ్‌వీర్ తల్లిదండ్రులతో మాట్లాడేందుకు దీపిక తల్లిదండ్రులు బెంగళూరు నుంచి ముంబయి వచ్చినట్లు సమాచారం. పెళ్లి గురించి ఇరు కుటుంబాలు చర్చించుకున్నాక సరదాగా అందరూ కలిసి ముంబయిలోని ఫోర్ సీజన్స్ హోటల్‌లో డిన్నర్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. మరో మూడు నెలల్లో దీపిక-రణ్‌వీర్ వివాహం జరిగే అవకాశం ఉంది.

విరాట్ కోహ్లి-అనుష్క శర్మ లాగే వీరిద్దరు కూడా విదేశాల్లో వివాహం చేసుకోవాలని అనుకుంటున్నారట. కానీ రణ్‌వీర్ తల్లిదండ్రులు మాత్రం ముంబయిలోనే పెళ్లి జరిగాలని..బంధువులంతా ముంబయిలోనే ఉన్నారని అంటున్నారట. అన్నీ అనుకున్నట్లు కుదిరితే ముంబయిలోని తాజ్ ల్యాండ్స్ ఎండ్, ఫోర్ సీజన్స్, సెయింట్ రెగిస్..ఈ మూడింట్లో ఏదో ఒక హోటల్‌లో వివాహం జరిగే అవకాశం ఉంది. దక్షిణ భారతీయ సంప్రదాయం ప్రకారమే వివాహ వేడుకను జరిపిస్తారట. ఆ తర్వాత ప్రముఖులు, స్నేహితులు, సన్నిహితులకు గ్రాండ్‌గా విందు ఏర్పాట్లు ఉంటాయట.

మరోపక్క దీపిక రణ్‌వీర్ తల్లిదండ్రులతో కలిసి లండన్‌లో షాపింగ్ చేస్తున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. రణ్‌వీర్ గల్లీబాయ్ చిత్రంతో బిజీగా ఉండడంతో షాపింగ్‌కు వెళ్లలేకపోయారట. ప్రస్తుతం దీపిక సప్నా దీదీ అనే బయోపిక్‌లో నటిస్తున్నారు. ముంబయిలోని నాగ్‌పాడాకు చెందిన మాఫియా క్వీన్ రహీమా ఖాన్ జీవితాధారంగా ఈ సినిమాను విశాల్ భరద్వాజ్ తెరకెక్కిస్తున్నారు.

# నేను అరుదైన వ్యాధితో బాధపడుతున్నా



నేను అరుదైన వ్యాధితో బాధపడుతున్నా అని బాలీవుడ్ హీరో ఇర్ఫాన్ ఖాన్ అన్నారు. గత పదిహేను రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. దీంతో అభిమానులంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు.

కొన్నిసార్లు జీవితం తలకిందులు అవుతుందనే విషయం తెలుసుకుంటూ నిద్రలేవాల్సి వస్తోంది. గత పదిహేను రోజులుగా నా జీవితం ఓ సస్పెన్స్ కథలా తయారైంది. అరుదైన కథల కోసం వెతికేవాడిని కాబట్టే ఇలాంటి అరుదైన వ్యాధి సోకిందేమో. నేనెప్పుడూ సవాళ్లను వదిలిపెట్టలేదు.. సాధ్యమైనంత వరకు పోరాడుతూనే ఉంటాను. నా కుటుంబ సభ్యులు, స్నేహితులు నాకు తోడుగా ఉన్నారు. మేమంతా కలిసి దీని నుంచి విముక్తికి ప్రయత్నిస్తున్నాం. ఈ క్రమంలో దయచేసి వదంతులు సృష్టించొద్దు, అన్ని నిర్ధారణ అయ్యాక నేనే మరో పదిరోజుల్లో నా కథ మీతో పంచుకుంటాను. అప్పటి వరకు.. అంతా మంచే జరగాలని కోరుకోండి అంటూ ఆయన ట్విటర్‌లో పోస్ట్ చేశారు. కాగా ఫిబ్రవరి 21న ఇర్ఫాన్ ప్రతినిధి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇర్ఫాన్ కామెర్ల వ్యాధితో బాధపడుతున్నట్లు చెప్పారు. ఈ కారణంగా అప్పుడు ఇర్ఫాన్ కొత్త సినిమా షటింగ్ వాయిదా పడింది. విశాల్ భరద్వాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. దీపికా పదుకొణె కథానాయిక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకు సప్నా దీదీ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# సొంత పార్టీకి హీరో రాజీనామా



గత ఏడాదిలో తను స్థాపించిన కర్ణాటక ప్రజాకీయ జనతా పార్టీ(కేపీజేపీ)కి రాజీనామా చేస్తున్నట్టుగా ప్రకటించాడు కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన చేశారు. కేపీజేపీకి తను రాజీనామా చేస్తున్నానన్న ప్రచారాన్ని ఆయన ధ్రువీకరించారు.

రాజీనామా విషయాన్ని ప్రకటించారు. అయితే.. కేపీజేపీ నుంచి తప్పుకున్న తను భారతీయ జనతా పార్టీలో చేరబోతున్నట్టుగా వస్తున్న ప్రచారాన్ని మాత్రం ఆయన ఖండించారు. కేపీజేపీలో నెలకొన్న అంతర్గత పరిస్థితుల వల్ల రాజీనామా అని ఉపేంద్ర తెలిపారు. తన రాజకీయ ప్రస్థానం ఇంతటితో ముగిసిపోలేదని ఆయన ప్రకటించారు. తను ప్రజాకీయ పేరుతో మరో రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తాను అని ఉపేంద్ర తెలిపారు.

ఈ మేరకు ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేస్తాను అని, కొత్త గుర్తును తెచ్చుకుంటాను అని ఆయన ప్రకటించారు. తను రాజకీయాల్లోకి అధికారాన్ని సంపాదించుకోవడానికో, డబ్బును సంపాదించుకోవడానికో రాలేదని ఉపేంద్ర వ్యాఖ్యానించారు. తను రాజకీయాల్లో ఉన్నట్టే అని.. కొత్త పార్టీతో వస్తాను అని, ఎన్నికల్లో పోటీ చేస్తాను అని కూడా ఉపేంద్ర స్పష్టం చేశారు.

# కథ ఖతర్నాక్ అనిపించింది!



12 ఏళ్ల క్రితం బోర్డ్ ఎగ్జామ్స్ రాసినప్పుడు ఎంత టెన్షన్‌గా ఫీలయ్యానో అదే అనుభూతి ఇప్పుడు కలుగుతున్నది. నేను చేస్తున్న తొలి ద్విభాషా చిత్రమిది. ఈ సినిమాతో తమిళంలో అరంగేట్రం చేస్తుండటం గర్వంగా ఉంది అని అన్నారు విజయ్ దేవరకొండ. ఆయన కథానాయకుడిగా స్టూడియో గ్రీన్ పతాకంపై తెలుగు, తమిళ భాషల్లో ఓ చిత్రం తెరకెక్కుతున్నది. కె.ఇ. జ్ఞానవేల్‌రాజా నిర్మిస్తున్నారు. ఆనంద్ శంకర్ దర్శకుడు. మెహరీన్ కథానాయిక. హైదరాబాద్‌లో ఈ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత అల్లు అరవింద్ క్లాప్‌నివ్వగా, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగ కెమెరా స్విఛాన్ చేశారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ దర్శకుడు ఆనంద్‌శంకర్ ఖతర్నాక్ కథను సిద్ధంచేశారు. జ్ఞానవేల్‌రాజా కథ చెప్పగానే చాలా నచ్చింది. డేట్స్ లేకపోయినా సర్దుబాటు చేసుకొని సినిమా చేస్తున్నాను. ఇప్పుడున్న పరిస్థితిలో ఈ కష్టాలు అవసరమా అని తొలుత అనుకున్నాను. రిస్క్ చేసినప్పుడే పెద్ద లక్ష్యాలను చేరుకోగలమనే నమ్మకంతో చేస్తున్న ప్రయత్నమిది.

ఈ నెల 8 నుంచి రెగ్యులర్ షటింగ్ ప్రారంభమవుతుంది. చెన్నై, హైదరాబాద్‌లలో ప్రధాన ఘట్టాలను చిత్రీకరిస్తాం అని చెప్పారు. తమ సంస్థలో రూపొందుతున్న తొలి తెలుగు చిత్రమిదని, అర్జున్‌రెడ్డిలో విజయ్‌దేవరకొండ నటన చాలా నచ్చిందని, సినిమాను ఆరుసార్లు చూశానని, అప్పుడే అతడితో సినిమా చేయాలని నిర్ణయించుకున్నానని జ్ఞానవేల్ రాజా తెలిపారు.

కథ నచ్చి విజయ్ దేవరకొండ ప్రత్యేకంగా శిక్షకుడిని పెట్టుకొని తమిళ్ నేర్చుకుంటున్నాడని, అతడిలో అంకితభావానికి ఇది నిదర్శమని, త్వరలో టైటిల్, ఫస్ట్‌లుక్ విడుదలచేస్తామని దర్శకుడు చెప్పారు. గతంలో విజయ్ దేవరకొండతో కలిసి హోలీ పాటలో నటించానని, అతడిలో కలిసి సినిమా చేయడం ఆనందంగా ఉందని మెహరీన్ చెప్పింది. ఈ చిత్రానికి కెమెరా: సంతాన కృష్ణన్, సంగీతం: శ్యామ్ సి.ఎస్.

# మోస్ట్ వాంటెడ్ అబ్బాయి..



మోస్ట్ వాంటెడ్ అబ్బాయి అంటూ కాజల్.. వాస్తు సూపర్ అమ్మాయి అంటూ కళ్యాణ్ రామ్ రొమాన్సులో మునిగి తేలుతున్నారు. వీరిద్దరూ జంటగా తెరకెక్కుతున్న ఎమ్మెల్యే చిత్రం తొలి పాటను చిత్ర యూనిట్ యూట్యూబ్‌లో విడుదల చేసింది. అర్మనీ సూటు, అడిడాసు బూటు.. అదిరే నీ కటౌటు మస్తుగున్నదే! బాపురే భలే స్వీటు, బెల్జియం చాకల్లేటు. ఫ్యూజులే పేలిపోయేట్టు గుంజుతున్నదే అంటూ మొదలయ్యే ఈ పాట మ్యూజిక్ ప్రియులకు భలే నచ్చేస్తుంది. మోస్టు వాంటెడ్ అబ్బాయి.. ముగించు డోలు, సన్నాయి. ఐ వాంటు బూస్టు బుజ్జాయి. వాస్తు సూపర్ అమ్మాయి. వయస్సు పీచు మిఠాయి.. కొసరు కానుకిచ్చేయి అంటూ రామజోగయ్య శాస్త్రి చక్కని పదాలతో ఈ పాటను అల్లేశారు. ఉపేంద్ర మాదవ్ దర్వకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను మార్చి 23న విడుదల చేయడానికి సన్నహాలు చేస్తున్నారు. మరి ఈ మంచి లక్షణాలున్న అబ్బాయి (MLA) ప్రేక్షకులను మెప్పిస్తాడో లేదో చూడాలి. ఈ సినిమాను మణిశర్మ సంగీతం అందించారు.

# యంగ్ ఎన్టీఆర్‌గా శర్వానంద్.. మరి మోక్షజ్ఞ?



స్వర్గీయ నందమూరి తారకరామారావు జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్ మూవీపై గతకొంత కాలంగా టాలీవుడ్లో చర్చ నడుస్తోంది. అయితే ఈ బయోపిక్ విషయంలో ఎట్టకేలకు స్పష్టత ఇచ్చారు బాలయ్య. తేజ దర్శకత్వంలో తెరకెక్కబోయే బయోపిక్ మూవీకి ఎన్టీఆర్ అనే టైటిల్ను ఫైనల్ చేస్తూ.. ఇందులో బాలకృష్ణ లీడ్ రోల్ పోషిస్తున్న ప్రకటించారు. ఈ నెల 29న రామకృష్ణ సినీ స్టూడియోలో తొలిషెడ్యూల్ షటింగ్ లాంచ్ చేస్తున్నట్లు మీడియాకు వివరించారు బాలయ్య. అయితే ఈ బయోపిక్ మూవీలో మిగతా నటీనటులు వివరాలను ప్రకటించకపోగా.. ఈ చిత్రంలో యంగ్ హీరో శర్వానంద్ ఓ కీలక పాత్రను పోషిస్తున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. కథ ప్రకారం ఈ బయోపిక్ మూవీలో యుక్త వయసులో ఉన్న ఎన్టీఆర్ పాత్రను శర్వానంద్ పోషిస్తున్నట్టు సమాచారం. ఎన్టీఆర్ విద్యాభ్యాసం, నటన, రాజకీయాలు సంబంధించిన ఘట్టాలు సినిమాలో అత్యంత కీలకంగా మారడంతో ఇందుకోసం శర్వానంద్ అయితే పర్ఫెక్ట్ అని చిత్ర యూనిట్ భావిస్తుండటంతో పాటు ఎన్టీఆర్ రోల్ చేయడానికి శర్వానంద్ కూడా ఆసక్తి చూపుతున్నట్టు సమాచారం. ఇంత వరకూ బాగానే ఉంది కాని.. మొన్నటి వరకూ ఈ క్రేజీ ప్రాజెక్ట్ మూవీలో నందమూరి నట వారసుడు, బాలయ్య పుత్రుడు నందమూరి మోక్షజ్ఞ ఎంట్రీ ఇస్తున్నట్టు వార్తలు వచ్చాయి. ఇందులో యంగ్ ఎన్టీఆర్గా మోక్షజ్ఞ కనిపించబోతున్నారనే వార్తలు రావడంతో తాత బయోపిక్తో మనవడు పరిచయం అయితే అభిమానులకు ఆ ఆనందమే వేరు. అయితే యంగ్ ఎన్టీఆర్ పాత్రను మోక్షజ్ఞతో కాకుండా శర్వానంద్తో రీప్లేస్ చేస్తున్నారనే వార్తలు సినీ సర్కిల్లో చక్కర్లు కొడుతుండటంతో బాలయ్య ఫ్యాన్స్ కాస్త నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. బాలయ్య నట వారసుడిగా ఎన్టీఆర్ మూవీ అయితేనే బాగుంటుందనే అభిప్రాయంలో ఫ్యాన్స్ ఉన్నారు. అయితే ఈ బయోపిక్ మూవీలో నటీనటులు ఎవరన్న దానిపై చిత్ర యూనిట్ ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వకపోవడంతో ఈ ప్రాజెక్ట్కి ఫైనల్ అయ్యేది ఎవరనేది సస్పెన్సా మారింది.

## అక్కడ నాగార్జునను చూసి సర్‌ప్రైజ్ అయ్యాం!

### మరాఠీ నటుడు సుయశ్ తిలక్

ముంబయి: రెస్టారెంట్‌లో నాగార్జునను చూసి సర్‌ప్రైజ్ అయ్యామని అంటున్నారు ప్రముఖ మరాఠీ నటుడు సుయశ్ తిలక్. రామ్‌గోపాల్ వర్మ ఆఫీసర్ చిత్రీకరణ ప్రస్తుతం ముంబయిలో జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం నాగ్ ముంబయిలోని ఓ రెస్టారెంట్‌కి వెళ్లారు. కొత్త సినిమాపై ఇంటర్వ్యూ ఇచ్చేందుకు సుయశ్ తన చిత్రబృందంతో కలిసి అదే రెస్టారెంట్‌కి వెళ్లారు. అక్కడ నాగార్జునను చూసి సుయశ్ సర్‌ప్రైజ్ అయ్యారు. దక్షిణాది సినిమాలంటే సుయశ్‌కి చాలా ఇష్టమట. అలాంటిది టాలీవుడ్ కింగ్‌ని రెస్టారెంట్‌లో చూసేటప్పటికి ఆయన కోసం ఏదన్నా ప్రత్యేకంగా ఏదన్నా చేయాలనుకున్నారు. ఇందుకోసం రెస్టారెంట్ మేనేజర్‌తో మాట్లాడి నాగార్జున నటించిన సినిమాలోని ఓ పాటను ప్రసారం చేయాల్సిందిగా కోరారు. కానీ ఇందుకు మేనేజర్ ఒప్పుకోలేదు. నాగార్జున రెస్టారెంట్‌కి వచ్చినప్పుడే తనకు ప్రైవసీ కావాలని తాను వచ్చినట్లు ఎవ్వరికీ తెలీనివ్వకూడదని చెప్పారట.

## వాసుపల్లి చర్యలతో

# భాజపా, టీడీపీల మధ్య మరింత అగాధం

- అసెంబ్లీ సాక్షిగా ఇరువర్గాల వాదోపవాదాలు
- ఎదుటివారిని కించపరిచే విరసనలు వద్దు - సీఎం చంద్రబాబు
- విశాఖ జిల్లాలో వాసుపల్లి దిష్టిబొమ్మ దగ్ధం
- ప్రధానిని అవమానపర్చిన వాసుపల్లిని వెంటనే బర్తరఫ్ చేయాలి
- విశాఖ నగర భాజపా మహిళా మోర్చా డిమాండ్



*ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక హెూదా, రైల్వే జోన్ నిరసన కార్యక్రమం రాష్ట్రంలో భారీ దుమారాన్నే లేపింది. దేశ ప్రధాని మోదీని అవమానపర్చారంటూ భాజపా శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ విషయమై అసెంబ్లీలో కూడా ఇరు పార్టీల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగింది. ఈ విషయమై స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు నిరసనలు ఎవరికి వారు శాంతియుతంగా నిర్వహించాలే తప్ప వ్యక్తిగతమైన దూషణభూషణలకు దిగరాదని సూచించారు. ఇకముందైనా ఇటువంటి తప్పిదాలు పునరావతం కారాదని వాసుపల్లికి సీఎం పరోక్షంగా చురకలంటించినట్టు సమాచారం.*



## వేషాలు వ్యక్తిగతంగా చేస్తే ఊరుకునేది లేదు

### భాజపాపక్ష నేత విష్ణుకుమార్ రాజు

అమరావతి: ఎటువంటి పరిస్థితుల్లోని ఇటువంటి పిచ్చిపిచ్చి వేషాలు వ్యక్తిగతంగా చేస్తే చూస్తూ ఊరుకోడానికి భారతీయ జనతాపార్టీ సిద్ధంగా లేదని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు హెచ్చరించారు.

ఏపీలో టీడీపీ నేతల నిరసన ప్రదర్శనలు శృతి మించుతున్నాయని ఆయన మండిపడ్డారు. నిన్న విశాఖలో కొందరు టీడీపీ నేతలు ప్రధాని మోదీని అవమానించే విధంగా నిరసన చేసినందుకు ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాము మిత్రధర్మం పాటిస్తున్నామని, నోరు విప్పితే పరిస్థితి వేరుగా ఉంటుందని అన్నారు.

*రాష్ట్రానికి గడిచిన నాలుగు సంవత్సరాలుగా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ సోమవారం విశాఖపట్నంలో టీడీపీ నగర అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వినూత్నంగా చేసిన నిరసన భాజపా, టీడీపీ మధ్య మరింత ఆగాధాన్ని పెంచింది. ఈ విషయమై ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఒక బాధ్యత గల శాసనసభ్యునిగా ఉంటూ మిత్రధర్మాన్ని మరిచి దేశ ప్రధాని నరేంద్ర మోదీ వేషధారణలో ఉన్న వ్యక్తిని మెడలు వంచి, మహిళలతో చెప్పులతో కొట్టించడాన్ని భాజపా శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ విషయమై మంగళవారం ఏపీ అసెంబ్లీ సాక్షిగా టీడీపీ, భాజపాల మధ్య బహిరంగ విమర్శలకు తెరలేపుతూ వాదోపవాదాలు చెలరేగాయి.*

*ఎమ్మెల్యే వాసుపల్లి చేసిన నిరసనలో కొంతమంది అసాంఘిక వ్యక్తులు చేరి ప్రధాని మోదీ వేషధారణలో ఉన్న వ్యక్తిని చాలా ఘోరంగా అవమానించారని భాజపా శాసనసభాపక్షనేత, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి నిరసనలో పాల్గొన్న వారంతా కేవలం టీడీపీ సభ్యులేనని, రౌడీలు, గూండాలు ఎవరూ పాల్గొనలేదని ఆయన వివరించారు. ఈ విషయమై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కల్పించుకుని టీడీపీ మిత్రధర్మంతో సంయమనం పాటిస్తోందని, తమ మంచితనాన్ని కొంతమంది భాజపా శ్రేణులు చేతకానితనంగా చూస్తున్నారని, వారి పద్ధతి ఇకనైనా మార్చుకోవాలని సీఎం ఘాటుగా స్పందించారు.*

### టీడీపీ ఎంపీల జోకర్ వేషాలు : ఎమ్మెల్సీ మాధవ్

అమరావతి: టీడీపీ-బీజేపీ మధ్య మాటలయుద్ధం కొనసాగుతోంది. ఏపీ ప్రత్యేక హోదా కోసం టీడీపీ అనేక రకాలుగా నిరసన ప్రదర్శనలు దిగడం పట్ల బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మోదీని కించపరుస్తున్నారంటూ మండిపడుతున్నారు. తాజాగా పార్లమెంటులో టీడీపీ ఎంపీలు నిరసనల పట్ల బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో టీడీపీ ఎంపీలు జోకర్ వేషాలు వేస్తున్నారని విమర్శించారు. మోదీని టీడీపీ వాళ్లు అవమానిస్తున్నారని, ఇదేనా మిత్రధర్మం పాటించడమంటే అని ప్రశ్నించారు. టీడీపీ ఫేస్‌బుక్ పేజీలో ప్రధానిపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్సీ మాధవ్ విరుచుకుపడ్డారు.



## బీజేపీ నేతలు హద్దుల్లో ఉండాలి

### ఎమ్మెల్యే వాసుపల్లి

అమరావతి: ఏపీలో టీడీపీ నేతల నిరసన ప్రదర్శనలు శృతి మించుతున్నాయంటూ బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు చేసిన వాఖ్యలపై టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ స్పందించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నేతలు వాళ్ళ హద్దుల్లో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. తాము అడుక్కునే వాళ్ళలా కనిపిస్తున్నామా అని విరుచుకుపడ్డారు. ప్రత్యేక హోదా ఇస్తామని మోదీ ఎందుకు హామీ ఇచ్చారని నిలదీశారు. విభజన హామీలు అమలు చేయాలని టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ డిమాండ్ చేశారు.



ప్రధానిని అవమానపర్చిన వాసుపల్లిని వెంటనే బర్తరఫ్ చేయాలి

దేశ ప్రధాని నరేంద్రమోడీని కించపరిచే విధంగా సోమవారం టిడిపి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేపట్టిన ప్రత్యేక హెూదా, రైల్వే జోన్ కార్యక్రమాన్ని నిరసిస్తూ మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం దగ్గర విశాఖ నగర బీజేపీ మహిళామోర్చా ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నగర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు జి. ప్రేమకుమారి మాట్లాడుతూ భాజపాతో మిత్రధర్మాన్ని పాటించక ప్రధానిని మెడలు వంచుతాం అని అవమానించడం మీ కుసంస్కారానికి నిదర్శనమని ఆమె ఎద్దేవా చేశారు. టీడీపీ ఎంత బీజేపీని బలహీనపర్చాలని చూసిన దమ్మున్న నాయకత్వంలో ప్రజాసంరక్షణే ధ్యేయంగా బీజేపీ పని చేస్తుందని ఆమె అన్నారు. ఇప్పటి కైనా మీ నీచ రాజకీయాలు మాని ప్రజలకు వాస్తవాలు తెలియజేయవలసిందిగా కోరుచున్నామన్నారు. బాధ్యతగల పదవిలో వున్న వాళ్ళు బాధ్యతగా మెలగాలే కానీ, గడచినా 4 సంవత్సరాలలో ఆహా! ఓహెూ! మోడీ అన్న మీరు ఎన్నికలు సమీపిస్తున్నాయి అని మీ పార్టీ తెలుగు ప్రజలను విద్వేషాలకు ఉసికొల్పడం టీడీపీకే చెల్లిందని ఆమె దుయ్యబట్టారు. బీజేపీ శ్రేణులుగా మేము తప్పకుండ ప్రజలకు వాస్తవాలు లెక్కలతో సహా చెప్తామని, వచ్చే నిధులు ఎన్ని ఖర్చు పెట్టేవి? ప్రతీ దానికి సమాధానం చెప్పాడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధమా.. బీజేపీ అసెంబ్లీ సమావేశాలలో తప్పకుండ కేంద్ర నిధులు కేంద్ర సాయం మీద ప్రశ్నించడం జరుగుతుందన్నారు. మీరు మిత్రధర్మాన్ని అవహేళన చేసి ప్రధానమంత్రిని కించపరచడం మీ విచక్షణకు నిదర్శనమని, బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఎప్పటికి తోడు వుంటిందని మహిళా మోర్చా సభ్యులు ఘాటుగా విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో భాజపా మహిళా మోర్చా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### అనకాపల్లిలో వాసుపల్లి దిష్టిబొమ్మ దగ్ధం

విశాఖపట్నం నగర టీడీపీ అర్బన్ అధ్యక్షుడు, శాసన సభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ భారత ప్రధాని, నరేంద్ర మోడీపై చేసిన అనుచిత వాఖ్యాలకు, నిరసనగా అనకాపల్లి బిజేపీ పట్టణ అధ్యక్షుడు కోలపర్తి శ్రీను ఆధ్వర్యంలో శాసన సభ్యుడు వాసుపల్లి దిష్టిబొమ్మను, నెహ్రుచౌక్ జంక్షన్‌లో దగ్ధం చేసారు. ఈ సందర్భంగా కోలపర్తి శ్రీను మాట్లాడుతూ ఎమ్మెల్యే వాసుపల్లి చేసిన వాఖ్యాలపై సుమోటా కేసు నమోదు చేయాలని, డిమాండ్ చేసారు. ఇటువంటి అనుచిత వాఖ్యాలు చేస్తే భారతీయ జనతాపార్టీ శ్రేణులు చూస్తు ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గంగుపాం నాగేశ్వరరావు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శులు కొణతాల అప్పలరాజు, పాలమరశెట్టి నాగేశ్వరరావు, కోరిబిల్లి సోమునాయుడు, మావూరి రాజారావు, కోరిబిల్లి కుమార్‌రాజా, సాంబమూర్తి పట్టణ మహిళా మోత్స అధ్యక్షురాలు కొండమ్మ, ఉడా రమేష్, శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచకప్‌లో భారత షూటర్ల హవా

దిల్లీ: సీనియర్ షటింగ్ ప్రపంచకప్‌లో భారత షటర్ల హవా కొనసాగుతోంది. తాజాగా మరో స్వర్ణ పతకం భారత్ ఖాతాలో చేరింది. ఈ టోర్నీలో యువ షటర్ మను బాకర్ సంచలనాలు సృష్టిస్తోంది. సీనియర్ విభాగంలో తొలి ప్రపంచకప్ ఆడుతున్న 16 ఏళ్ల మను.. సోమవారం జరిగిన మహిళల 10మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో రెండుసార్లు ప్రపంచకప్ స్వర్ణ పతక విజేత అలెగ్జాంద్రా జవాలాను వెనక్కినెట్టి పసిడి పతకాన్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే.

తాజాగా ఆమె మరో పసిడి పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. టోర్నీలో భాగంగా ఈ రోజు 10మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్ కోసం మను మరో భారత ఆటగాడు ఓం ప్రకాశ్ మితర్వాల్‌తో జట్టు కట్టింది. 476.1 పాయింట్లతో మను జోడీ అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. జర్మనీ (475.2), ఫ్రాన్స్ (415.1) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మరో భారత జోడీ మహిమ తుర్హి అగర్వాల్-రిజ్వి జోడీ 372.4 పాయింట్లతో నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు చెందిన మెహులి ఘోష్-దీపక్ కుమార్ జోడీ కాంస్యం సొంతం చేసుకుంది.

## గీతం‘వర్సిటి అంతర్ కళాశాలల క్రీడా పోటీలు ప్రారంభం

సాగర్‌నగర్ : గీతం విశ్వవిద్యాలయం 9వ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు మంగళవారం విశ్వవిద్యాలయంలోని క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.

గీతం స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలకు విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరుల నుంచి దాదాపు 500 మంది క్రీడాకారులు ఈ నెల 8వ తేది వరకు జరిగే వివిధ పోటీలలో పాల్గొనున్నారు. పోటీలను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు ప్రారంభించారు. ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ ఎస్.పి.రావు, ప్రొఫెసర్ వై.సత్యన్నారాయణ, ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ప్రొఫెసర్ ఎస్.గణపతి, ప్రొఫెసర్ షీలా, డాక్టర్ ఎస్.కనకలక్ష్మి, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు, సహాయ డైరక్టర్ శ్రీనివాస్, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# మహిళామూర్తీ నీకిదే వందనం..



స్త్రీని పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దడమే మహిళా దినోత్సవ ప్రత్యేకత. మహిళా సాధికారత అంటే ఇదే. ఆర్థికంగా, రాజకీయంగా, సాంఘికంగా ఇలా బహుముఖంగా స్త్రీ పరిపూర్ణత పొందాలి. ప్రతి మహిళా తన కాళ్ల మీద తాను నిలబడాలని, తన కుటుంబాన్ని పోషించుకుంటూ మరెన్నో కుటుంబాలకు మార్గదర్శిగా నిలబడడం ఆదర్శప్రాయమవుతుంది. మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవంగా ప్రకటించింది జర్మనీ దేశస్థురాలయిన ‘కార్లాజట్లిక్’ ఆ తీర్మానం ప్రకారం అమెరికా సంయుక్త రాష్ట్రాలన్నీ 1975వ సంవత్సరం నుండి మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. ఆనాటి నుండి మన దేశం కూడా మహిళా దినోత్సవాన్ని అత్యంత గౌరవప్రదంగా జరుపుకుంటున్నది.

ఇల్లాలు చదువుకుంటే ఇంట్లో అందరూ చదువుకున్నట్లే అనే విషయం ప్రతి వ్యక్తి తెలుసుకోవాలి. ప్రతీ తల్లి తన బిడ్డలను చక్కనైన విద్యావంతులుగా తీర్చిదిద్ది వారు సమాజ సేవకు, తద్వారా దేశ సేవకు ఎలా ఉపయోగపడాలో తెలియజేయాలి. ఒకప్పుడు సమాజంలో స్త్రీకి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు కాదు. ఆనాటి సంఘ సంస్కర్తలైన రాజారామమోహన రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి మహానుభావులెందరో స్త్రీ అభివృద్ధికి కృషిచేశారు. అలా అభివృద్ధి సాధించిన స్త్రీ ఎదుగుతూ సమజంలో సమున్నత స్థానాన్ని సంపాదించుకుని ప్రభుత్వం నుండి లభించే పతకాలు, ప్రయోజనాలను పొందుతూ ఒకానొక సమయంలో దేశాన్ని శాసించే స్థాయికి ఎదగగలిగారు అంటే ఎంత పురోగతి సాధించిందో అర్థం చేసుకోవచ్చు. నేటి సమాజంలో స్త్రీ విద్య ప్రగతికి దోహదం చేస్తే సంపాదన జీవితానికి ఊతమిస్తోంది.

ఇలా స్త్రీ సమాజంలో తల్లిగా, భార్యగా, అక్కగా, చెల్లిగా, స్నేహితురాలిగా సగభాగమయింది. స్త్రీలు అన్ని రంగాలలో పురోగతి సాధిస్తూ చదువులో ముందంజలో ఉంటూ కేవలం సమాజంలోనే కాకుండా శాస్త్ర, సాంకేతిక రంగాలలో అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు నింగిని తాకిన స్థాయికి కూడా ఎదగగలిగిందంటే అందుకు గర్వించదగ్గ విషయం ఆమె చదువు.. సంస్కారం..

అయితే నేటి ప్రపంచీకరణ పరిస్థితిలో స్త్రీలు అన్ని రంగాలలో వారికి కావలసినవి అందిపుచ్చుకుంటూ పాలిత ప్రభుత్వ అండదండలతో అన్ని అంశాలకూ ప్రాధాన్యతనిస్తూ ఆధునిక వ్యవస్థలో పురోగమిస్తున్నారు. అయితే ఒక విషయం ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, స్త్రీమూర్తి ఎంత ఎదిగినా, ఎన్ని మహిళా దినోత్సవాలు జరుపుకుంటున్నా ఎక్కడో ఒక చోట ర్యాగింగ్‌లు, మానభంగాలు జరిగిన సంఘటనలు సమాజంలో స్త్రీ గౌరవాన్ని మంటగలుపుతున్నాయి. ఆ స్త్రీ గుడ్డిదా, మూగదా, కుంటిదా, ముసలిదా, పసిపిల్లా అనే విషయాన్ని చూడకుండా కామాంధులు రెచ్చిపోయి అది ఆడది అయితే చాలు అన్నట్లు నీచాతినీచంగా ప్రవర్తిస్తూ సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తిస్తున్నారు. మొన్నటికి మొన్న జరిగిన సంఘటన తలచుకుంటే ఎంత జుగుప్సాకరమో.. నల్ల అద్దాల మాటున, తన్నుకు వచ్చే హాహాకారాలతో, ధ్వనుల శబ్దం ఆమెకు సైతం వినవీయకుండా శరీర గిరిపాన్పులలో నిక్షిప్తం గావించి జనారణ్యంలోకి తోసివేశారు. ఇలాంటి సంఘటనలు ఈనాటికీ జరుగుతూనే ఉన్నాయి. తెలిసినవి కొన్నయితే.. తెలియని సంఘటనలెన్నో.. మరెన్నో.. నేడు గ్లోబలైజేషన్ పేరుతో స్త్రీలు కట్టుబొట్టు వేషధారణలు మార్చి వేసి, సాంప్రదాయాలకు తిలోదకాలిచ్చి తుంటరి మగవారిని సైతం రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తుంటే వారే మృగాళ్లకు ఎరగా మారిపోతున్నారు. చూసేవారికి సైతం జుగుప్స కలిగించేలా వేషధారణ చేసుకుంటున్న స్త్రీలు కూడా అదుపులో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళా భద్రత అంటూ ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేస్తున్నా వాటి అమలు విషయంలో ఎక్కడో అక్కడ లేనిపోని దురాగతాలు జరుగుతుంటే ఆ సమస్యను ప్రజలు, ప్రభుత్వం పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలి.

పురుషాధిక్యం అడ్డుతగల కుండా చూసుకోవాలి. అలా జరగకపోతే ఎన్ని శతాబ్దాలయినా, ఎన్ని మహిళా దినోత్సవాలు జరుపుకున్నా స్త్రీ ప్రగతి కనిపించదు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ఆర్థికంగా, రాజకీయంగా సానుకూలంగా స్త్రీలందరూ ఎదిగిన నాడే మహిళా సాధికారత లభిస్తుంది.



శ్రీమతి కోవిల, ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com